కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :158 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | శనివారం 10-10-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

విశ్వసనీయత లేకపోతే రాజీనామా చేయాలి



హైదరాబాద్, కేంద్ర ఎన్నికల సంఘం పనితీరు, స్వతంత్రతపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. ప్రజల్లో ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడలేకపోతే కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా నిలవాలే తప్ప, అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంగా మారకూడదని వ్యాఖ్యానించారు.

ఓటర్ల హక్కులకు భంగం కలగొద్దు

ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన తర్వాత కూడా పదవిలో కొనసాగడం సమంజసం కాదని హరీశ్‌రావు పేర్కొన్నారు. అర్హులైన పౌరుల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును హరించే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలిగితే కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

ఈసీ స్వతంత్రత కీలకం

ఎన్నికల సంఘం స్వతంత్రత, కమిషనర్ల నియామక ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం కావడం రాజ్యాంగ ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తుందని హరీశ్‌రావు అభిప్రాయపడ్డారు. ఎన్నికల వ్యవస్థ నిష్పాక్షికంగా, పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేయాలి

రాజ్యాంగంలోని 324, 325, 326 అధికరణలతోపాటు ప్రజాప్రాతినిధ్య చట్టాల స్ఫూర్తికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ సాగాలని హరీశ్‌రావు పేర్కొన్నారు. వ్యక్తులు, ప్రభుత్వాల కంటే ప్రజాస్వామ్యమే అత్యున్నతమని స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం నిలవాలంటే ఓటర్ల హక్కులను పరిరక్షిస్తూ, ఎలాంటి పక్షపాతం లేకుండా ఎన్నికల సంఘం విధులు నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు.

అష్టదిగ్బంధనంలో రాజధాని ఢిల్లీ.. 26 వేల మంది బలగాల మోహరింపు...



న్యూఢిల్లీ, దేశ రాజధాని ఢిల్లీ అష్ట దిగ్బంధనంలోకి వెళ్లింది. నాలుగు రోజులుగా ఇండియా కూటమి ఆందోళనలతో పరిసర ప్రాంతాలు స్తంభించాయి. నేడు, రేపు దాదాపు 50 వేల మంది నిరసనకారులు ప్రవేశించే అవకాశం ఉందని అంచనా వేపథ్యంలో భారీగా పోలీసులు మోహరించారు. హస్తిన నగరవీధుల్లో ఎటు చూసినా పోలీసులు కనిపిస్తున్నారు.

అష్టదిగ్బంధనంలో రాజధాని ఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు ఏ మాత్రం తగ్గలేదు. రోజు రోజుకూ ఉధృతమవుతున్నాయి. రోజుకో ఒకరు ఆందోళనలకు దిగడంతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వరుసగా నాలుగు రోజులు ఇండియా కూటమి ఆందోళనలతో సెంట్రల్ ఢిల్లీ పరిసరాలు స్తంభించాయి.

వీకెండ్ పెద్ద ఎత్తున ఆందోళనలు,

వీకెండ్ జంతర్ మంతర్‌లో నిరసనలకు సీజేపీ– వామపక్ష విద్యార్థి సంఘాలు రెడీ అయ్యాయి. వరుస ఆందోళనలతో వేలాదిగా బలగాలను మోహరిస్తోంది కేంద్రం. వీకెండ్ నిరసనలకు శనివారం ఢిల్లీలోకి దాదాపు 50 వేల మంది నిరసనకారులు ప్రవేశించే అవకాశం ఉందని సమాచారంతో పోలీసు అధికారులు అలర్ట్ అయ్యారు. ఢిల్లీ పోలీసులకు అదనంగా దాదాపు 26 వేల మంది సాయుధ బలగాల మోహరించారు. బెంగాల్, చత్తీస్‌ఘడ్ నుంచి 7 వేల మంది సీఆర్పీఎఫ్ బలగాలకు ఢిల్లీకి చేరుకుంటున్నాయి.

26 వేల మంది బలగాలను మోహరించిన కేంద్రం

ఢిల్లీలోకి ప్రవేశించే అన్ని సరిహద్దు మార్గాల్లో భారీగా చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. సోమవారం వరకు ఢిల్లీలో భారీ ఎత్తున బలగాలు ఉండనున్నాయి. ఇప్పటికే ఢిల్లీలో వివిధ ప్రాంతాల్లో దాదాపు 5 వేల మంది పోలీసులు పహారా కాస్తున్నారు. వీరికి అదనంగా మరో 10 వేల మంది బలగాలను మొహరించే అవకాశం ఉందని తెలుస్తోంది. జంతర్ మంతర్, పార్లమెంటు వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్స్ ఏర్పాటు చేశారు.

హోటళ్లలో ముమ్మరంగా తనిఖీలు, జర్నలిస్టులకు సూచనలు

శుక్ర, శనివారాల్లో మద్యం దుకాణాలు మూతపడ్డాయి. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత-దీచీూా సెక్షన్ 163 కింద నిషేధ ఉత్తర్వులను ఉటంకిస్తూ ఢిల్లీ పోలీసులు ఎవరికీ అనుమతి ఇవ్వలేదు. ఇక హోటళ్లను ఉదయం, సాయంత్ర వేళ నిత్యం తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. 2020 ఈశాన్య ఢిల్లీ అల్లర్ల తర్వాత ఓ నిరసన ప్రదర్శన కోసం ఈ స్థాయిలో బలగాలను మోహరించడం ఇదే మొదటిసారి. హోం శాఖ ఆదేశాల మేరకు అక్టోబర్ 8 నుండి 12 వరకు దాదాపు 221 కేంద్ర సాయుధ పోలీసు బలగాల కంపెనీలు అంటే సుమారు 23,000 మంది సిబ్బందిని అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు.న్యూఢిల్లీ ఏరియాలో 5 వేల నుంచి 15 వేలకు బలగాలను పెంచింది. సెంట్రల్ ఢిల్లీ హోటళ్లలో బుకింగ్‌లను పరిమితం చేయాలని ప్రభుత్వం కోరినట్లు సమాచారం. పోలీసులు హోటళ్లు, గెస్ట్ హౌస్‌లు, పేయింగ్-గెస్ట్ వసతి గృహాలను తనిఖీలు ముమ్మరం చేశారు. అనుమానాస్పదంగా భావిస్తున్న అతిథులను ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 8 నుండి 11 మధ్య యువత ఉండేందుకు వేరొకరి పేరు మీద బుక్ చేయబడిన గదులు పరిశీలన చేస్తున్నారు. ఎవరినీ ఆపడం గానీ, అదుపులోకి తీసుకోవడం గానీ జరగలేదని, కేవలం విచారిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఢిల్లీకి వెళ్తున్న గోవా ఎక్స్‌ప్రెస్‌లో

బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌కు హైకోర్టులో రిలీఫ్

హైదరాబాద్, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి సాయి భగీరథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి మీడియా మరియు సోషల్ మీడియా వేదికల్లో జరుగుతున్న ప్రసారాలను తక్షణమే నిలిపివేయాలని న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పుతో కుటుంబ ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేసిన భగీరథ్‌కు కొంత దక్కినట్లయింది.

మీడియా ట్రయల్ మరియు వ్యక్తిత్వ హననంపై పిటిషన్ దాఖలు

తనకు ఇప్పటికే ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ మంజూరైనప్పటికీ, కొన్ని టీవీ ఛానెళ్లు మరియు సోషల్ మీడియా హ్యాండిల్స్ పాత అంశాలను ప్రసారం చేస్తూ తమ పరువుకు భంగం కలిగిస్తున్నాయని ఆరోపిస్తూ భగీరథ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఈ.వి. వేణుగోపాల్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ.. వ్యక్తిగత ఫొటోలను పోక్సో కేసుతో ముడిపెట్టి మీడియా ట్రయల్ నిర్వహిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

హైకోర్టు కీలక ఆదేశాలు మరియు సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు

వాదనలు విన్న ధర్మాసనం.. ఈ కేసుకు సంబంధించి ఎలాంటి కంటెంట్‌ను



ప్రసారం చేయవద్దని టీవీ ఛానెళ్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను స్పష్టంగా ఆదేశించింది. గూగుల్, మెటా, ఎక్స్ (ట్విట్టర్) వంటి సామాజిక మాధ్యమ సంస్థలు అభ్యంతరకర కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని సూచించింది. అంతేకాకుండా, ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని కోరుతూ కేంద్ర సమాచార, ఎలక్ట్రానిక్స్ శాఖలు, తెలంగాణ ప్రభుత్వం, డీజీపీ మరియు సోషల్ మీడియా సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

ప్రతీ వారం కెటీఆర్ అక్రమాలను బయటపెడుతూనే ఉంటా: బల్మూరి వెంకట్

హైదరాబాద్, ప్రతీవారం కేటీఆర్ చేసిన అక్రమాలను బయటపెడతూనే ఉంటానని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనపై కేటీఆర్ చేసిన గోకినావు వ్యాఖ్యలపై మండిపడ్డారు. కేటీఆర్ పేర్కొన్న గోకుడు రోగానికి ఉపశమనంగా ఆయన ఇంటికి ఇచ్ గార్డ్ కొరియర్ పంపించానని అన్నారు. కేటీఆర్ గోకినా గోకకపోయినా ఇకనుండి తాను గోకుతూనే ఉంటానని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో కేటీఆర్ చేసిన అక్రమాలు, ఆగడాలను ప్రతివారం సిరీస్ వారీగా ఆధారాలతో సహా మీడియా ద్వారా తెలంగాణ ప్రజల ముందు పెడతానని హెచ్చరించారు. కాలికి చిన్నదెబ్బ తగిలితేనే కేటీఆర్ ఫోటో తీసుకుని ట్విట్టర్ లో పెట్టుకుంటారని, మరి అనారోగ్యంపాలై బెడ్ రెస్ట్ తీసుకుంటే ఎందుకు ఎవరినీ కలవడంలేదని ప్రశ్నించారు. అంతేకాకుండా ఓ రాజుగారి ఫామ్ హౌస్‌లో కేటీఆర్ లండన్



డాక్టర్‌ను పిలిపించుకుని హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ చేయించుకున్నారని ఆరోపించారు. ఆ తరవాత ముఖం వాచిపోవడం వల్ల బయటకు రావడంలేదని వ్యాఖ్యానించారు. హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ చేసుకుంటే తప్పేంటని ఎందుకు బయటకు రావడంలేదని ప్రశ్నించారు.

ఆయిల్‌పామ్ సాగు విస్తరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

హైదరాబాద్, ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశాల నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించడంతోపాటు ఉద్యాన పంటల సాగును మరింత ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరుగుతుండటం శుభపరిణామమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కూరగాయల ఉత్పత్తిని పెంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదగాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో ఉద్యాన శాఖ, ఆయిల్‌ఫెడ్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

పెరుగుతున్న ఉద్యాన సాగు

రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరుగుతున్న తీరుపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే స్పైసెస్ సాగు 65 శాతం, ఎర్రమిరప సాగు 83 శాతం, ఇతర సుగంధ ద్రవ్యాల సాగు 192 శాతం, పూల సాగు 198 శాతం పెరిగినట్లు అధికారులు వివరించారు. ఈ పురోగతిని కొనసాగించడంతోపాటు మరింత విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

కూరగాయల ఎగుమతులపై దృష్టి

తెలంగాణలో కూరగాయల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచడంతోపాటు, ఉత్పత్తి పెంపునకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. పంటలకు గిట్టుబాటు ధర లభించేలా మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచాలని ఆదేశించారు. రాష్ట్రంలో పండించిన కూరగాయలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు.

10 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు

రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సుమారు 20 లక్షల ఎకరాల్లో ఈ పంట సాగుకు అనుకూలత ఉందని, కనీసం 10 లక్షల ఎకరాల్లో సాగు చేపట్టేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఏడాది 2 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టే లక్ష్యంతో అధికారులు, ఆయిల్‌పామ్ కంపెనీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆయిల్‌పామ్ గెలల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రైతుల్లో ఈ పంటపై ఆసక్తి పెరిగే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన మొక్కలను ముందుగానే నర్సరీల్లో సిద్ధం చేయాలని, పంపిణీలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఉమ్మడి జిల్లాకో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ

సాగు విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో ప్రాసెసింగ్ సదుపాయాలను కూడా విస్తరించాలని మంత్రి సూచించారు. ప్రతి ఉమ్మడి జిల్లాలో కనీసం ఒక



ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఫ్యాక్టరీలను సంక్రాంతి నాటికి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణాన్ని నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఆయిల్‌పామ్ సాగులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో వెనుకబడిన కంపెనీల పనితీరును సమీక్షించాలని మంత్రి స్పష్టం చేశారు. లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహించే కంపెనీలకు కేటాయించిన జిల్లాలను రద్దు చేసే విషయంలో వెనుకాడవద్దని అధికారులకు సూచించారు.

కోకో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

ఆయిల్‌పామ్ తోటల్లో అంతరపంటగా కోకో సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశాలున్నాయని మంత్రి తెలిపారు. ఈ విధానాన్ని మరిన్ని ప్రాంతాలకు విస్తరించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కోకో పంటకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని చెప్పారు. తొలిదశలో అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాల్లో కోకో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

వ్యవసాయ యాంత్రీకరణకు ఏకీకృత విధానం

వ్యవసాయ, ఉద్యాన శాఖల్లో అమలవుతున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాలను వేర్వేరుగా కాకుండా, ఏకీకృత నోడల్ ఏజెన్సీ ద్వారా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. దీనివల్ల పథకాల అమలులో సమన్వయం పెరగడంతోపాటు రైతులకు సేవలు మరింత సమర్థంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆయిల్‌ఫెడ్‌లో నియామకాలు వేగవంతం

ఆయిల్‌పామ్ సాగు విస్తరణ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఆయిల్‌ఫెడ్‌లో ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసి, అక్టోబర్ నెలాఖరులోగా నియామకాలకు సంబంధించిన ప్రాథమిక ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రెండు, మూడు నెలల్లో నియామక ప్రక్రియను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

'సర్'పై బీఆర్ఎస్ మౌనం.. బీజేపీతో లోపాయికారి ఒప్పందమంటూ మహేశ్ ఫైర్



హైదరాబాద్, అక్టోబర్ 9: బీఆర్ఎస్ నేతలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. SIR ఆందోళనలో బీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నించారు. సీఈసీ తప్పిదం చేస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. నిరసన కార్యక్రమం ఎందుకు చేయడం లేదన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఈ-ఫార్ములా కేసులో అరెస్ట్ చేస్తారని, కాళేశ్వరం కేసులో సీబీఐ అరెస్ట్ చేస్తుందని భయమా అని ప్రశ్నించారు. ఉండటానికి ఇల్లు లేదన్న కేటీఆర్‌కు ఫైవ్‌స్టార్ హోటల్స్ ఎలా వచ్చాయని.. ఆయనకు ఇన్ని వేలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని నిలదీశారు. SIR ప్రక్రియపై దేశ వ్యాప్తంగా బీజేపీ, మిత్ర పక్షాలు తప్ప అన్ని పార్టీలు రోడ్డెక్కాయన్నారు.

జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించే వరకు నిరసన

'సర్'లో దళితుల, మైనారిటీ, గిరిజనుల ఓట్లు తొలగిస్తున్నారని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో రోహింగ్యాల పేరుతో మమత బెనర్జీని, బిహార్‌లో ఆర్జేడీని గెలవకుండా ఆపారన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు. జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించే వరకు నిరసన ర్యాలీలు కొనసాగుతాయని మహేశ్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలనుకుంటే 2009లోనే అయ్యేవారని తెలిపారు. శాశ్వతంగా అధికారంలో ఉండాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను తొలగించారని.. జ్ఞానేశ్వర్ కుమార్ లాంటి తొత్తులను సీఈసీగా పెట్టుకుందని బీజేపీపై విరుచుకుపడ్డారు.

ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ ఫైర్

నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వాస్తవాలు తెలుసుకోవాలని హితవుపలికారు. ప్రకాశ్ రాజ్ మాట్లాడే దాంట్లో నిజం లేదన్నారు. SIR అంశంలో మొదట స్పందించింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. అర్హుల ఓట్లు కాపాడటమే తమ లక్ష్యమన్నారు. ప్రకాశ్ రాజ్ అంటే గౌరవం ఉందని.. సామాజిక అంశాలపై ఆయన స్పందిస్తారని తెలిపారు.

ప్రజల తీర్పును గౌరవించే అలవాటు కాంగ్రెస్ పార్టీకి లేదు

హైదరాబాద్, అక్టోబర్ 09: లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహార శైలిలో ఓ వింత, విచిత్రమైన, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి అనుకూలంగా ఉంటే ప్రజాస్వామ్యం... లేకపోతే రాజ్యాంగ సంస్థలపై దుష్ప్రచారమా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. ప్రజల తీర్పును గౌరవించే అలవాటు కాంగ్రెస్ పార్టీ లేదని వ్యంగ్యంగా అన్నారు. రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడమే ఆ పార్టీకి



సంపాదకీయం

శనివారం 10-10-2026

అమెరికా నిజంగానే దివాళా తీస్తుందా?

మొదటి నుంచీ ఎలాన్ మస్క్‌కి ఒక ప్రత్యేకత ఉంది. ఇతరులు భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నప్పుడు.. తాను ఆ భవిష్యత్తును తయారు చేయాలని ప్రయత్నిస్తుంటారు. ఎలక్ట్రిక్ కార్ల నుంచి అంతరిక్ష ప్రయాణం వరకు ఆయన చేసిన ప్రయోగాలు అందుకు ఉదాహరణ. అందుకే అమెరికా ఆర్థిక భవిష్యత్తుపై ఆయన చేసిన హెచ్చరికను కూడా మార్కెట్లు, టెక్ ప్రపంచం, పెట్టుబడిదారులు ఆసక్తిగా గమనిస్తున్నాయి. " అమెరికా దివాళా తీసే అవకాసం ఉంది" అని చెప్పినప్పుడు అది సాధారణ కామెంట్‌గా మిగలలేదు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వర్గాల్లో చర్చ మొదలైంది.మస్క్ చెప్పింది నిజంగా అమెరికా రేపే దివాళా తీస్తుందన్న హెచ్చరికేనా? లేక భారీగా పెరుగుతున్న అప్పులు, వడ్డీ భారం, బడ్జెట్ లోటు గురించి ఆయన చెబుతున్న అసలు సమస్యను మనం మరో కోణంలో చూడాలనా? అమెరికా జాతీయ రుణం గురించి మాట్లాడినప్పుడు మస్క్ ఈ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ఏఐ రోబోటిక్స్ సాంకేతికతలు గనుక లేకపోతే అమెరికా ఆర్థికంగా తీవ్ర చిక్కుల్లో పడుతుందని, అప్పుల ఊబి నుంచి గట్టెక్కడానికి ఇవి తప్ప మరో మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు.అయితే మస్క్ మాటల అంతరార్థం "అమెరికా దగ్గర రూపాయి (డాలర్) కూడా లేకుండా పోయింది" అని కాదు; పెరుగుతున్న అప్పుల వేగాన్ని దేశ ఆర్థిక వృద్ధి దాటలేకపోతే అసలు సమస్య మొదలవుతుందనేదే ఆయన ఆందోళన. అమెరికా ఇప్పటికే అప్పులపై చెల్లిస్తున్న వడ్డీ ఖర్చు రికార్డు స్థాయికి చేరడమే ఈ భయానికి ప్రధాన కారణం.అమెరికా జాతీయ రుణం ఇప్పటికే 40 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఆర్థిక విధానాలు దీర్ఘకాలంలో స్థిరంగా కొనసాగలేవని, రుణం-జీడీపీ నిష్పత్తి భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని అమెరికా ట్రెజరీ స్వయంగా అంగీకరించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందిఇక్కడ అసలు సమస్య అప్పు చేయడం మాత్రమే కాదు, దానిపై చెల్లిస్తున్న వడ్డీ భారం ఏటికేటా కొండలా పెరిగిపోవడం. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం కేవలం అప్పులపై వడ్డీ చెల్లించడానికే ఏడాదికి సుమారు 1 ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. అంటే ప్రభుత్వం సేకరించే ప్రతి ఐదు డాలర్ల ఆదాయంలో దాదాపు ఒక డాలర్ కేవలం వడ్డీలకే సరిపోతోంది. 'అప్పు చేసి పప్పు కూడు తిన్నంత కాలం బాగానే ఉన్నా, అసలు కంటే వడ్డీయే ఎక్కువైనప్పుడు" అసలు కథ మొదలవుతుంది. అమెరికా విషయంలో సరిగ్గా ఇదే జరుగుతుండటంతో ఆర్థిక నిపుణులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆమోదయోగ్యమైన 'రిజర్వ్ కరెన్సీ' అయిన డాలర్‌ను ముద్రించే అధికారం అమెరికాకు ఉంది. కాబట్టి దేశం పూర్తిగా దివాళా తీసి, మూతపడిపోతుందనే కోణంలో మస్క్ వ్యాఖ్యలను చూడలేం. కానీ, పెరుగుతున్న అప్పుల వల్ల వడ్డీ భారం పెరిగి, దానికోసం మరింత అప్పు చేయాల్సి రావడం, దానివల్ల మార్కెట్‌లో వడ్డీ రేట్లు మరింత పెరిగిపోవడం లాంటి 'డెట్ స్పైరల్' ఏర్పడే ప్రమాదం ఖచ్చితంగా ఉంది. దిగ్గజ ఆర్థికవేత్త రే డాలియో, జేపీ మోర్గాన్ సీఈఓ జేమీ డైమన్ వంటి వారు కూడా ఇదే రుణ విషవలయం గురించి అమెరికాను హెచ్చరించడం గమనార్హం.అప్పుల నుడిగుండం నుంచి బయటపడటానికి ఏ దేశానికైనా రెండే మార్గాలుంటాయి: ఒకటి ఖర్చులు తగ్గించుకోవడం, రెండు ఆర్థిక వ్యవస్థను వేగంగా పెంచడం. మస్క్ రెండవ మార్గాన్ని ఎంచుకున్నారు. రోబోటిక్స్ రంగాల వల్ల మానవ ఉత్పాదకత పదింతలు పెరిగితే, వస్తువులు, సేవల ఉత్పత్తి విపరీతంగా పెరుగుతుంది. తద్వారా ఆర్థిక వ్యవస్థ పరిమాణం పెరిగి, ప్రభుత్వానికి పన్నుల రూపంలో భారీ ఆదాయం వస్తుంది.ఫలితంగా అప్పు-జీడీపీ నిష్పత్తి తగ్గుతుందని మస్క్ భావిస్తున్నారు. ఆయన ఆలోచనలో రోబోట్ అనేది కేవలం ఒక యంత్రం కాదు, దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగెత్తించే గ్రోత్ ఇంజిన్. అయితే, అంత త్వరగా అంతటి ఉత్పాదకతను సాధించగలదా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి.అమెరికాలో పెద్ద ఆర్థిక సంక్షోభం తలెత్తితే అది వారి సొంత సమస్య మాత్రమే కాదని, గ్లోబల్ ఎకానమీలో భాగంగా భారత్‌పై కూడా దాని ప్రభావం ఖచ్చితంగా ఉంటుందని మనం గ్రహించాలి. అమెరికా బాండ్ యీల్డ్స్ పెరిగితే విదేశీ పెట్టుబడిదారులు భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి తమ డబ్బును ఉపసంహరించుకుని అమెరికా ఆస్తుల్లో పెట్టుబడి పెడతారు. దీనివల్ల భారత స్టాక్ మార్కెట్లలో హెచ్చుతగ్గులు రావడమే కాకుండా రూపాయి విలువ పడిపోయే అవకాశం ఉంది.డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడితే మన దిగుమతుల ఖర్చు భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా భారత్ అత్యధికంగా దిగుమతి చేసుకునే క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగి, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు రవాణా ఖర్చులు ప్రియమవుతాయి. రవాణా ఖర్చులు పెరిగితే నిత్యావసరాలు, కూరగాయల ధరలు పెరిగి హైదరాబాద్‌లో ఉండే ఒక సామాన్య కుటుంబం నెలవారీ బడ్జెట్‌పై నేరుగా ప్రభావం పడుతుంది. భారతీయ ఐటీ రంగానికి ఇది రెండు రకాల పరిణామాలను తెచ్చిపెట్టవచ్చు. ఒకవైపు అమెరికా కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రాజెక్టులను కుదిస్తే ఐటీ అవుట్‌సోర్సింగ్‌పై ఒత్తిడి పెరుగుతుంది. మరోవైపు, తమ ఖర్చులను వేగంగా తగ్గించుకోవడానికి వారు ఆశ్రయిస్తే, మన ఐటీ కంపెనీలకు సరికొత్త అవకాశాలు తలుపు తడతాయిమొత్తానికి, మస్క్ చెప్పినట్లుగా అమెరికా వెంటనే దివాళా తీయకపోవచ్చు కానీ, పెరుగుతున్న అప్పులు మరియు వడ్డీ భారం నిజంగానే ఆ దేశానికి పెద్ద తలనొప్పిగా మారాయి. మస్క్ హెచ్చరికలో కొంత అతిశయోక్తి ఉన్నప్పటికీ, అమెరికా అప్పుల సమస్యను ప్రపంచం ఇక ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయలేదనేది పచ్చి నిజం.అందుకే ఇప్పుడు ఆలోచించాల్సింది "అమెరికా దివాళా తీస్తుందా,లేదా?" అని కానే కాదు, పెరుగుతున్న అప్పుల భారం కంటే వేగంగా, అమెరికా తన ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగెత్తించగలదా లేదా అనేదే! దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

ఆర్టీసీ ఎన్నికల సమరంలో 'కొత్త ఓటర్లు' కీలకం!

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో గుర్తింపు సంఘం ఎన్నికల వేడి తారస్థాయికి చేరింది. దాదాపు పదేళ్ల విరామం తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలు కేవలం యూనియన్ల మధ్య పోటీగా కనిపిస్తున్నా.. ఆర్టీసీ కార్మికుల భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశాలపై తీర్పు ఇవ్వబోతున్న ఎన్నికలుగా మారాయి. అక్టోబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా పోలింగ్ జరగనుండగా.. అక్టోబర్ 17న తుది ఫలితాలు ప్రకటించనున్నారు. సుమారు 39 వేల మంది ఉద్యోగులు, కార్మికులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.ఇక ఈ ఎన్నికల్లో ప్రత్యేకంగా చర్చకు వస్తున్న అంశం కొత్త ఓటర్ల పాత్ర. 2016లో చివరిసారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన తర్వాత దాదాపు పదేళ్ల విరామం వచ్చింది. ఈ కాలంలో కొత్తగా నియమితులైన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఓటర్ల జాబితాలోకి వచ్చారు. మరోవైపు అప్పట్లో యూనియన్లలో కీలకంగా ఉన్న కొందరు ఉద్యోగులు పదవీ విరమణ చేయడం, మరికొందరు పదోన్నతులతో ఓటు హక్కు పరిధి నుంచి బయటకు వెళ్లడం వంటి మార్పులు చోటుచేసుకున్నాయి. దీంతో పదేళ్ల క్రితం ఉన్న యూనియన్ సమీకరణాలను యథాతథంగా ఈ ఎన్నికలకు అన్వయించడం కష్టంగా మారింది.

పదేళ్ల విరామం.. కొత్త సమీకరణాలు

ఆర్టీసీలో చివరిసారిగా 2016 జూలైలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత యూనియన్ గుర్తింపు వ్యవస్థకు విరామం వచ్చింది. 2019లో జరిగిన సుదీర్ఘ సమ్మె తర్వాత కార్మిక సంఘాల రాజకీయ, సంస్థాగత ప్రభావం కూడా మారింది. తాజాగా ప్రభుత్వం ఎన్నికలకు అనుమతి ఇవ్వడంతో డిపోలు, బస్టాండ్లలో యూనియన్ నేతల ప్రచారం ఊపందుకుంది.ఈసారి ఎన్నికల్లో పాత నాయకత్వం, పాత ఓటు బ్యాంకు మాత్రమే కాదు.. కొత్తగా చేరిన ఉద్యోగుల అభిప్రాయాలు కూడా కీలకం కానున్నాయి. పదేళ్లుగా ఎన్నికలు లేకపోవడంతో యూనియన్ల గత పనితీరును ప్రత్యక్షంగా అనుభవించిన వారితో పాటు.. యూనియన్ గుర్తింపు లేని కాలంలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన కొత్త తరం కూడా ఉంది.అందుకే ప్రతి సంఘం తన గత చరిత్రను చెప్పుకోవడంతో పాటు.. భవిష్యత్తులో ఏం చేస్తామన్న దానిపైనే కొత్త ఉద్యోగులను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది.

ఒక్కో కార్మికుడికి రెండు ఓట్లు

ఈ ఎన్నికల ప్రత్యేకతల్లో రెండు ఓట్ల విధానం ఒకటి. అర్హత కలిగిన ప్రతి ఉద్యోగి రాష్ట్రస్థాయి గుర్తింపు కోసం ఒక ఓటు, ప్రాంతీయ స్థాయి గుర్తింపు కోసం మరో ఓటు వేయనున్నారు. ఇందుకోసం రెండు బ్యాలెట్ పత్రాలు ఉంటాయి.దీంతో ఒకే ఉద్యోగి వేసే రెండు ఓట్లు రెండు స్థాయిల్లో యూనియన్ బలాన్ని నిర్ణయించనున్నాయి. రాష్ట్రస్థాయిలో ఎవరి నాయకత్వానికి మద్దతు ఉందన్నదితో పాటు.. స్థానికంగా తమ సమస్యలను ఎవరు బలంగా ప్రాతినిధ్యం వహించగలరన్న అంశాన్ని కూడా కార్మికులు పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.

12 సంఘాలు.. కూటములుగా పోటీ

ప్రస్తుతం 12 కార్మిక సంఘాలు ఎన్నికల బరిలో ఉన్నాయి. ఎంప్లాయీస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, నేషనల్ మజ్దూర్ యూనియన్, కార్మిక సంఘ్, కార్మిక పరిషత్, బహుజన వర్కర్స్ యూనియన్, తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, సామాజిక తెలంగాణ మజ్దూర్ యూనియన్, బహుజన కార్మిక యూనియన్, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ బరిలో ఉన్నాయి.అయితే బరిలో 12 సంఘాలు ఉన్నప్పటికీ పోటీ అనేక చోట్ల కూటముల రూపం దాల్చింది. తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ), స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) తదితర సంఘాలు ఒక వైపు కలిసి ప్రచారం సాగిస్తుండగా.. ఎంప్లాయీస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ మరో కూటమిగా ముందుకు సాగుతున్నాయి.ఇలా చూస్తే.. బ్యాలెట్‌పై మాత్రం 12 పేర్లు కనిపించినా, నేలస్థాయిలో పోటీ ప్రధానంగా కొన్ని కూటముల మధ్య కేంద్రీకృతమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

రాజకీయ పార్టీల మద్దతుతో మరింత వేడి

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలకు రాజకీయ రంగు కూడా అద్దుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ)కు బహిరంగంగా మద్దతు ప్రకటించింది. డిపోలు, జిల్లాలు, నియోజకవర్గాల వరిధిలో పార్టీ నేతలు సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ సూచించింది.మరోవైపు కాంగ్రెస్ మద్దతుపై ఇతర కార్మిక సంఘాలు, రాజకీయ వర్గాల నుంచి విమర్శలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు పూర్తిగా కార్మిక సంఘాల అంతర్గత పోటీగా కాకుండా.. కొన్ని చోట్ల రాజకీయ అనుబంధాలు, మద్దతులు కూడా ప్రభావం చూపించే స్థాయికి చేరాయి. అయితే తుది తీర్పు మాత్రం బ్యాలెట్ బాక్సుల్లో కార్మికుల ఓట్ల ద్వారానే వెలువడనుంది.

కార్మికుల అజెండాలో 'విలీనం'

ఈ ఎన్నికల్లో అత్యంత కీలకమైన అంశాల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న డిమాండ్ ఒకటి. ఏప్రిల్‌లో జరిగిన ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెలో కూడా ఈ డిమాండ్ ప్రధానంగా ముందుకు వచ్చింది. ప్రభుత్వం--కార్మిక సంఘాల చర్చల్లో విలీన ప్రక్రియను పరిశీలించేందుకు కమిటీ ఏర్పాటు చేయడంతో ఈ అంశం మరింత ప్రాధాన్యం పొందింది.రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా గుర్తింపు పొందిన సంఘాన్ని విలీన ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. దీంతో ఎన్నికల్లో గెలిచే సంఘానికి కేవలం వేతనాలు, డీఏ వంటి అంశాలపైనే కాకుండా.. ఆర్టీసీ భవిష్యత్ నిర్మాణంపై కూడా చర్చించే అవకాశం ఉంటుంది.

పీఆర్సీ.. బకాయిలు.. ఉద్యోగ భద్రత

వేతన సవరణలు, పీఆర్సీ, డీఏ, బకాయిలు, ఉద్యోగ భద్రత కూడా ప్రచారంలో కీలక అంశాలుగా ఉన్నాయి. ఏప్రిల్ సమ్మె సందర్భంగా ఉద్యోగులు 32 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. వాటిలో విలీనం, వేతన సవరణ, యూనియన్ ఎన్నికలు, సిబ్బంది కొరత, సేవా ప్రయోజనాలు తదితర అంశాలు ఉన్నాయి. చర్చల అనంతరం ప్రభుత్వం పలు డిమాండ్లపై అంగీకారం తెలిపింది.అందువల్ల ప్రస్తుత ఎన్నికల్లో యూనియన్లు కేవలం "మా సంఘానికి ఓటు వేయండి" అనే ప్రచారంతో సరిపెట్టుకోలేని పరిస్థితి ఉంది. ఇప్పటికే ప్రభుత్వం నుంచి వచ్చిన హామీలు, అంగీకారాలు ఎంతవరకు అమలయ్యాయి? మిగిలిన అంశాలను ఎవరు ఎలా ముందుకు తీసుకెళ్తారు? అన్నది కూడా కార్మికుల చర్చల్లో భాగమైంది.

ఏప్రిల్ సమ్మె తర్వాత మారిన పరిస్థితి

2026 ఏప్రిల్‌లో ఆర్టీసీ ఉద్యోగులు 32 డిమాండ్లతో సమ్మెకు దిగారు. ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో పలు అంశాలపై పరిష్కార మార్గం కనిపించినప్పటికీ.. విలీనం, వేతన సవరణ, గుర్తింపు సంఘం ఎన్నికలు వంటి అంశాలు ప్రత్యేక ప్రాధాన్యం పొందాయి. అనంతరం ఎన్నికల ప్రక్రియకు ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ ఎన్నికలను ఏప్రిల్ సమ్మెకు కొనసాగింపుగా కూడా కార్మిక వర్గాలు చూస్తున్నాయి. అప్పట్లో లేవనెత్తిన సమస్యలను ఎన్నికైన గుర్తింపు సంఘం ఏ మేరకు ముందుకు తీసుకెళుందన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న.

కొత్త ఓటర్లే ఎందుకు కీలకం?

ఇదే ఈ ఎన్నికలలో ఆసక్తికరమైన కోణం. 2016 ఎన్నికల సమయంలో ఉన్న కార్మికులలో ఒక వర్గం ఇప్పుడు ఓటర్ల జాబితాలో లేదు. పదవీ విరమణలు, పదోన్నతులు, ఉద్యోగ మార్పులు వంటి కారణాలతో పాత ఓటర్ల సంఖ్యలో మార్పు వచ్చింది. అదే సమయంలో గత పదేళ్లలో ఆర్టీసీలో చేరిన కొత్త ఉద్యోగులు ఇప్పుడు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.ఈ కొత్త తరం ఓటర్లకు 2016 ఎన్నికల ప్రత్యక్ష అనుభవం లేదు. గత యూనియన్ల మధ్య ఉన్న విభేదాలు, పాత సమీకరణాల కంటే ప్రస్తుతం తమకు ఎదురవుతున్న సమస్యలే వారికి ప్రాధాన్యంగా ఉండే అవకాశం ఉంది.

పాత ఓటు బ్యాంకులు పనిచేస్తాయా?

పదేళ్ల క్రితం ఒక యూనియన్‌కు బలమైన మద్దతు ఉన్న డిపోలో ఇప్పుడు అదే పరిస్థితి ఉంటుందని చెప్పలేం. ఉద్యోగుల తరాల మార్పు, యూనియన్లలో నాయకత్వ మార్పులు, రాజకీయ అనుబంధాల్లో మార్పులు, ఆర్టీసీ ఎదుర్కొంటున్న ఆర్థిక--పరిపాలనా సమస్యలు.. ఇవన్నీ కలిపి పాత సమీకరణాలను మార్చే అవకాశం కల్పించాయి.అందుకే ఈసారి "ఎవరి పాత బలం ఎంత?" కంటే "ఎవరి కొత్త అజెండా కార్మికులను ఎంతగా ఆకట్టుకుంది?" అన్నది ప్రాధాన్యం పొందుతోంది. అయితే ఏ సంఘానికి కొత్త ఓటర్లు ఎంత మేరకు మద్దతు ఇస్తారన్నది ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఖచ్చితంగా చెప్పలేం.

గుర్తింపు సంఘానికి ఉండే అసలు బాధ్యత

ఈ ఎన్నికల్లో గెలిచే సంఘానికి గుర్తింపు రావడంతోపాటు.. ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వంతో కార్మికుల తరఫున అధికారికంగా చర్చించే వేదిక లభిస్తుంది. వేతనాలు, డీఏ, బోనస్, బకాయిలు, సేవా నిబంధనలు, పని పరిస్థితులు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాల్లో ఆ సంఘం కీలక పాత్ర పోషిస్తుంది.అంటే ఎన్నికల్లో గెలుపు అనేది కేవలం ఒక యూనియన్ జెండా ఎగరేయడం కాదు. దాదాపు 39 వేల మంది కార్మికుల తరఫున ప్రభుత్వంతో, యాజమాన్యంతో

కొత్త ల్యాండ్ పూలింగ్ తో అభివృద్ధి చేసిన ప్లాట్లు

హైదరాబాద్,భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులకు భూసేకరణ ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. భూములు తీసుకుని డబ్బులు చెల్లించే విధానానికి బదులుగా.. భూయజమానులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా కొత్త ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకురానున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం మూసీ ప్రక్షాళన, హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ పరిధిలోని కొన్ని ప్రాజెక్టుల్లో ఈ విధానం అమలవుతోంది. అక్కడ మంచి ఫలితాలు వస్తే రాష్ట్రంలోని సాగునీరు, రహదారులు, భవనాలు సహా వివిధ శాఖల ప్రాజెక్టులకు దీనిని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇందుకోసం తెలంగాణ సమగ్ర ప్రాంత అభివృద్ధి, ప్రణాళిక బిల్లు-2026ను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ విధానం అమల్లోకి వస్తే హెచ్ఎండీఏ, పట్టణాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టర్లు సహా ప్రభుత్వం గుర్తించే ఇతర సంస్థలు ల్యాండ్ పూలింగ్ చేపడతాయి.రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే, ప్రతిపాదిత బుల్లెట్ రైలు టెర్మినల్ వంటి ప్రాజెక్టులకు వేల ఎకరాలు అవసరం. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో భూముల అవసరం ఎక్కువగా ఉంది. దీంతో ప్రభుత్వం ఈ విధానంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.ఈ పథకంలో పట్టా భూముల యజమానులతో పాటు అసైన్డ్ భూములు, సీలింగ్ మిగులు భూములు, భూదాన్ భూములు, కొన్ని ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు కూడా ప్రయోజనం కల్పించనున్నారు. అయితే తిరిగి ఇచ్చే భూమి విస్తీర్ణం, భూమి హక్కు, ప్రాంతాన్ని బట్టి మారుతుంది.ఈ విధానంలో రెండు మార్గాలను ప్రతిపాదించారు. యజమానులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పూలింగ్ కోరితే దాన్ని 'కన్సెంట్ బేస్డ్ ల్యాండ్ పూలింగ్'గా పరిగణిస్తారు. రింగ్ రోడ్లు, పారిశ్రామిక కారిడార్లు, కొత్త పట్టణాల వంటి కీలక ప్రాంతాల్లో ప్రభుత్వం స్వయంగా చేపట్టే పూలింగ్‌ను గైడెడ్ ల్యాండ్ పూలింగ్'గా పేర్కొన్నారు.మూసీ ప్రాజెక్టు, హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ ప్రాజెక్టులకు ఇప్పటికే ప్రభుత్వం జీవో 240, జీవో 243 జారీ చేసింది. వీటి ప్రకారం పట్టా భూములకు ఎకరానికి గరిష్ఠంగా 1,400 చదరపు గజాలు లేదా అభివృద్ధి చేసిన భూమిలో 50 శాతం వాటా.. ఏది తక్కువైతే అది లభిస్తుంది. సరస్సులు, నదుల బఫర్ ప్రాంతాల్లో ఎకరానికి 800 చదరపు గజాలు, ఎఫ్‌టీఎల్ ప్రాంతాల్లో 400 చదరపు గజాల వరకు ఇవ్వనున్నారు.భూసేకరణ చట్టాన్ని పక్కన పెట్టేందుకే ఈ విధానం కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలకు నోటీసులు, అభ్యంతరాలకు అవకాశం, పరిహారం, పునరావాసం వంటి నిబంధనలు కొనసాగుతాయని చెబుతున్నారు.

డిసెంబర్ తర్వాత నీటికి కటకటే...

హైదరాబాద్, భాగ్యనగరానికి తాగునీటి గండం పొంచి ఉంది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్ నగరంలో తీవ్రమైన తాగునీటి సంక్షోభం తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంతో నగరం యొక్క ప్రధాన నీటి వనరులైన జలాశయాల్లో నీటిమట్టాలు ప్రమాదకర స్థాయికి పడిపోవడమే ఇందుకు ప్రధాన కారణం. అధికారులు ముందుగానే హెచ్చరికలు జారీ చేస్తూ, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పై దృష్టి సారించారు.హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్, పశ్చిమ ప్రాంతాలకు నీటిని సరఫరా చేసే కీలకమైన సింగూర్ జలాశయం పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారింది. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 29.9 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 3.9 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఇది మొత్తం సామర్థ్యంలో కేవలం 13 శాతం మాత్రమే. వేసవిలో ఉన్న నీటి నిల్వలతో పోలిస్తే ఇది సగానికి పడిపోవడం గమనార్హం. ఇదే పరిస్థితి కొనసాగితే మరో 60 రోజుల్లో, అంటే డిసెంబర్ మధ్య నాటికే సింగూర్ జలాశయం పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని అధికారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.పాతబస్తీ, చుట్టుపక్కల ప్రాంతాలకు నీరందించే మరో ముఖ్యమైన వనరు ఉస్మాన్‌సాగర్ (గండిపేట) నీటిమట్టం కూడా గణనీయంగా తగ్గింది. గతంలో సుమారు 3.5 టీఎంసీలుగా ఉన్న నీటి నిల్వ ఇప్పుడు 2.2 టీఎంసీలకు పడిపోయింది. వీటికి తోడు, నాగార్జున సాగర్‌తో అనుసంధానమైన జలాశయాలతో సహా ఇతర ప్రధాన రిజర్వాయర్లకు కూడా ఇన్‌ఫ్లోలు (నీటి చేరిక) భారీగా తగ్గిపోయాయి. దీంతో నగరంపై నీటి సంక్షోభ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకుంటున్నాయి.పరిస్థితి తీవ్రతను గ్రహించిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) వెంటనే అప్రమత్తమైంది. సింగూర్, మంజీరా జలాలపై ఆధారపడిన ప్రాంతాలకు ప్రత్యామ్నాయ నీటి వనరులు, సరఫరా మార్గాలను గుర్తించి, అత్యవసర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.సాధారణంగా వేసవి కాలంలో ఎదురయ్యే నీటి ఎద్దడి, ఈసారి ముందుగానే డిసెంబర్ లేదా జనవరి నెలల నుంచే ప్రారంభమయ్యే అవకాశం ఉందని నీటిపారుదల శాఖకు చెందిన ఓ చీఫ్ ఇంజనీర్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 17 శాతం వర్షపాతం లోటు ఉందని అధికారికంగా ప్రకటించింది. వ్యవసాయ అవసరాల కంటే తాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. మొత్తం మీద రాబోయే రోజుల్లో భాగ్యనగర వాసులు నీటి కష్టాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

దుర్గం చెరువు

హైదరాబాద్‌లోని ప్రఖ్యాత దుర్గం చెరువు సమగ్ర అభివృద్ధి, పునరుద్ధరణ కోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఏంసీ) సిద్ధమవుతోంది. సుమారు 140 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే ఈ ప్రతిపాదనకు సోమవారం జరిగిన సీఏంసీ స్థాయీ సంఘం సమావేశంలో ఆమోదం లభించిందని అధికారులు తెలిపారు. ఈ ఎస్పీవీ ద్వారా చెరువు అభివృద్ధి ప్రాజెక్టును ప్రత్యేకంగా చేపట్టడంతో పాటు, ఈ కార్యక్రమానికి అవసరమైన నిధుల సమీకరణ కూడా సులభతరం అవుతుందని భావిస్తున్నారు.దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా అరికట్టేందుకు అధికారులు కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే చెరువు చుట్టూ నాలుగు ప్రధాన మురుగునీటి మార్గాలను గుర్తించి, వాటిని అడ్డగించి శుద్ధి చేసేందుకు చర్యలు ప్రారంభించారు. గతంలోనూ దుర్గం చెరువు చుట్టూ వాకింగ్, జాగింగ్ ట్రాక్‌లు, ఇతర ప్రజా సౌకర్యాలు కల్పించారు. తాజా నిర్ణయంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి.ఇదే సమావేశంలో మరికొన్ని కీలక ప్రతిపాదనలకు కూడా స్థాయీ సంఘం ఆమోదం తెలిపింది. చింతల కుంట చెరువు పునరుద్ధరణ కోసం రూ.21.59 కోట్లు, కూకట్‌పల్లి జోన్‌లో బాక్స్ డ్రెయిన్ పనుల పూర్తికి రూ.5.95 కోట్లు, గజూలరామారం సర్కిల్ ఆఫీస్ భవన నిర్మాణానికి రూ.5.18 కోట్లు కేటాయించారు. మున్సిపల్ సమస్యలకు సాంకేతిక పరిష్కారాల కోసం తెలంగాణ ప్రభుత్వ సంస్థ అయిన టీ-వర్క్‌తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)కు కూడా ఆమోదం లభించింది.

హస్తం ముందే చేతులు ఎత్తేసిందా..



కడప, ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయాలనే అనుకుంటోంది. కానీ ఇంత వరకూ దానికి సంబంధించి కార్యాచరణ ను మాత్రం సిద్ధం చేయడం లేదు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లోనూ ఒంటరిగా లేదా కలసి వచ్చే భాగస్వామ్య పక్షాలతో కలిసి గానీ పోటీ చేయాలనే బలమైన ఉద్దేశంతో పార్టీ ఉంది. కానీ క్షేత్రస్థాయిలో నేతల పర్యటనలు లేవు. ఆంధ్రప్రదేశ్ చీఫ్ వైఎస్ షర్మిల కూడా పెద్దగా స్థానిక సంస్థల ఎన్నికలను పట్టించుకున్నట్లు కనిపించడం లేదు

హైదరాబాద్ పై సెలబ్రెటీల వ్యాపారాల సందడి

హైదరాబాద్, పలువురు సెలబ్రిటీలు ముఖ్యంగా సినీ రంగంలోని ప్రముఖులు, క్రీడాకారులు కేవలం తమ వృత్తికే పరిమితం కావట్లేదు. తమ రంగాలను దాటుకొని ఇతర వ్యాపారాల్లోనూ సత్తాచాటుతున్నారు. ఇటీవలి కాలంలో ఇది కాస్త ఎక్కువైందనే చెప్పొచ్చు. ముఖ్యంగా క్రికెటర్లు ఇందులో కాస్త ముందే ఉన్నారు. క్రికెట్‌లో భారత్ తరఫున విశేషంగా రాణించి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నాక అక్కడే ఆగిపోవట్లేదు. క్రికెట్లో పేరు, డబ్బు,అభిమానుల్ని సంపాదించిన తర్వాత చాలా మంది స్టార్ క్రికెటర్లు తమ కెరీర్‌ను మైదానం దగ్గరే ముగించట్లేదు. దానిని దాటుకొని మరో రంగంలో తమ కెరీర్‌ను మరింత పదిలంగా నిర్మించుకుంటున్నారు. రెస్టారెంట్లు, స్పోర్ట్స్ అకాడమీలు,వెల్‌నెస్, ఫిట్‌నెస్, స్టార్టప్స్, టెక్నాలజీ, తయారీ రంగాల్లో విశేషంగా పెట్టుబడులు పెడుతున్నారు. ఈ జాబితాలో ఇప్పుడు ప్రధానంగా హైదరాబాద్ వారికి గమ్యస్థానంలో మారుతోంది.తాజాగా క్రికెట్ దిగ్గజం, భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ– హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో 7ఖజీటవశ్రీబ ఓ ఆష్టనీనితి పేరుతో ఇండోర్ స్పోర్ట్స్, వెల్‌నెస్ ఫెసిలిటీని ప్రారంభించడంతో ఈ అంశం మరోసారి ఆసక్తికరంగా మారింది. 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో పాడెల్ కోర్టులతో పాటు జిమ్, రికవరీ సూట్, సౌనా, ఐస్‌బాత్, ఇన్‌ఫ్రారెడ్ రూమ్, యోగా– పిలేట్స్ స్టూడియో, కెఫే, వ్యూయింగ్ గ్యాలరీ వంటివి ఉన్నాయి. ధోనీతో పాటుగా పడేల్ పార్క్ సహ వ్యవస్థాపకులు నిఖిల్ సచ్‌దేవ్, జిగర్ దోషి, ప్రతీక్ దోషి ప్రారంభించారు. ఇక్కడ ప్రారంభ స్థాయి ఆటగాళ్ల నుంచి అనుభవం ఉన్న వారి వరకు శిక్షణ, ఎక్విప్‌మెంట్స్ అద్దె, స్థానిక టోర్నమెంట్లు నిర్వహించనున్నారు. అయితే ఇది కేవలం పాడెల్ కోర్టు మాత్రమే కాదు. స్పోర్ట్స్+ఫిట్‌నెస్+రికవరీ+ సోషల్ స్పేస్ అన్న కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేశారు. దేశంలో ఇప్పటికే 1.25 లక్షలుపైగా యాక్టివ్ పాడెల్ ప్లేయర్లు ఉన్నారు. ఇక ఇతర క్రికెటర్ల వ్యాపారాలు ఏమేం ఉన్నాయో చూద్దాం.

కోహ్లీకి హైదరాబాద్‌లో రెస్టారెంట్ బిజినెస్

క్రికెటర్ల బిజినెస్‌కు సంబంధించి హైదరాబాద్ పేరు చర్చకు రావడానికి మరో ప్రధాన కారణం విరాట్ కోహ్లీ. అవును కోహ్లీకి చెందిన వన్ 8హైదరాబాద్ హైటెక్ సిటీలోని సత్య నాలెడ్జ్ సిటీలో ప్రారంభమైంది. ఇది సాధారణ రెస్టారెంట్ కంటే లైఫ్‌స్టైల్, డైనింగ్, సోషల్ ఎక్స్‌పీరియెన్స్‌ను కలిపే కాన్సెప్ట్‌గా రూపొందింది. కోహ్లీకి రెస్టారెంట్ వ్యాపారంతో పాటుగా మానవ8, చితీనీనని వంటి బ్రాండ్లతోనూ వ్యాపార సంబంధాలు ఉన్నాయి. ఇంకా బ్లూ ట్రైబ్, రేజ్ కాఫీ, డిజిట్ ఇన్సూరెన్స్ వంటి పలు సంస్థల్లోనూ ఆయన పెట్టుబడులు కలిగి ఉన్నారు.

సిరాజ్‌కు హైదరాబాద్‌లో సొంత రెస్టారెంట్

హైదరాబాద్ స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ కూడా తన సొంత హైదరాబాద్ నగరంలో రెస్టారెంట్ వ్యాపారంలో రాణిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో ఏనీవ్రజీతీటజీ – టేస్ట్ అబై ది రెస్ట్ పేరుతో రెస్టారెంట్‌ను ప్రారంభించారు. సిరాజ్‌కు హైదరాబాద్ నగరంతో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని బిజినెస్ బ్రాండ్‌గా మార్చిన ఉదాహరణగా దీనిని చూడొచ్చు.

అంబటి రాయుడు– డైనింగ్ నుంచి సోషల్ స్పేస్ వరకు

మరో భారత మాజీ క్రికెటర్, హైదరాబాద్‌కే చెందిన అంబటి రాయుడు కూడా నగరంలో హాస్పిటాలిటీ రంగంలోకి అడుగుపెట్టారు. సైనిక్ పురిలో బరాక్స్ పేరుతో మల్టీ లెవెల్ డైనింగ్, సోషల్ స్పేస్ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చారు. క్రికెటర్లు ప్రధానంగా రెస్టారెంట్లను ఎంచుకోవడానికి ప్రధాన కారణంగా వారి సొంత బ్రాండ్ విలువ అన విశ్లేషకులు చెబుతున్నారు. క్రికెట్ మైదానంలో వారికి దక్కిన గుర్తింపు, ఫ్యాన్ బేస్‌ను ఆఫ్ ఫీల్డ్ బిజినెస్ బ్రాండ్‌కు ఉపయోగించుకుంటున్నారు.

లక్ష్మణ్– క్రికెట్ నేర్పే బిజినెస్

రెస్టారెంట్లకు మాత్రమే పరిమితం కాకుండా క్రికెట్ రంగంలోనే ఇతర వ్యాపార అవకాశాలను వెతుక్కున్న వారిలో వీవీఎస్ లక్ష్మణ్ వంటి వారు ముందు వరుసలో ఉన్నారు. హైదరాబాద్ సమీపంలోని మొయినాబాద్‌లోని శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో వీవీఎస్ స్పోర్ట్స్ అకాడమీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. యువ క్రికెటర్లకు శిక్షణ అందించే స్పోర్ట్స్ అకాడమీగా ఇది పనిచేస్తోంది.

సచిన్ హైదరాబాద్ కంపెనీలో పెట్టుబడులు

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థలో స్టార్ క్రికెటర్ పెట్టుబడులకు మరో మంచి ఉదాహరణగా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందుల్కర్ నిలుస్తున్నారు. 2023లోనే సచిన్ హైదరాబాద్‌కు చెందిన ఆజాద్ ఇంజినీరింగ్ కంపెనీలో వ్యూహాత్మక పెట్టుబడులుపెట్టి చిన్న వాటాను తీసుకున్నారు. ఈ సంస్థ ఏరోస్?స్, ఎనర్జీ, డిఫెన్స్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలకు అవసరమైన అత్యంత కచ్చితత్వంతో తయారు చేసే ఇంజినీరింగ్ కాంపోనెంట్లను రూపొందిస్తుంది. ఈ కంపెనీ ఐపీఓకు ముందు సచిన్ పెట్టుబడి విలువ గణనీయంగా పెరిగింది. ఇంకా ఈ ఆజాద్ ఇంజినీరింగ్ సంస్థలో క్రీడాకారుల్లో సచిన్ ఒక్కడే కాదు పీవీ సింధు, సైనా నెహ్వాల్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి ఇతర క్రీడా ప్రముఖులు కూడా పెట్టుబుడిదారులుగా ఉన్నారు.

అసలు హైదరాబాద్ వైపే ఎందుకు?

మరి వీరంతా దేశంలో ఇన్ని నగరాలు ఉండగా హైదరాబాద్‌నే ఎందుకు ఎంచుకుంటున్నారనే అంశం చర్చనీయాంశంగా మారింది. గత కొన్నేళ్లుగా హైదరాబాద్ నగరం– ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, స్పోర్ట్స్ రంగాల్లో వేగంగా విస్తరిస్తోంది. పెద్ద సంఖ్యలో యువత, పెరుగుతున్న ఆదాయ ప్రీమియం లైఫ్‌స్టైల్‌కు పెరుగుతున్న డిమాండ్ వంటి అంశాలు కొత్త బిజినెస్ మోడళ్లకు మార్కెట్‌ను సృష్టిస్తున్నాయి. ఇంకా హైదరాబాద్ స్వయంగా ఒక పెద్ద క్రికెట్ మార్కెట్ కూడా. క్రికెట్ ఫ్యాన్స్, ఐపీఎల్, అంతర్జాతీయ మ్యాచ్‌లు, లోకల్ టాలెంట్, స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కలిసి క్రీడాకారుల బ్రాండ్‌కు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నాయి.

మునేరులో బంగారం కోసం గాలింపు

విజయవాడ, ఏపీలో బంగారం కోసం వేట మొదలైంది. పెనుగంచిప్రోలు దగ్గర మునేరులో కొంతమంది బంగారం కోసం వెతుకుతున్నారు. ప్రతి ఏటా ఈ ప్రాంతానికి కొందరు వచ్చి బంగారం కోసం గాలిస్తుంటారు. ఈసారి కూడా చిత్తూరు నుంచి మరికొన్ని ప్రాంతాల నుంచి వచ్చి జనాలు బంగార కోసం చూస్తున్నారు.. మునేరు మాత్రమే కాదు ఏపీలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇలా బంగారం కోసం కొంతమంది గాలిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో పెనుగంచిప్రోలు మునేరులో బంగారం కోసం వేట కొనసాగుతోంది. అక్కడ మునేరులో బంగారం, రంగు రాళ్లు దొరకుతాయనే ఆశతో కొందరు గాలిస్తున్నారు. చిత్తూరుతో పాటుగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు రోజంతా మునేరులో బంగారం కోసం వెతుకుతున్నారు. పురతాన కాలంలో పెద కాంచీపురంగా ఉన్న ప్రాంతం పెనుగంచిప్రోలుగా ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ మునేరు పక్కనే పెనగంచిప్రోలు ఉంది. అక్కడ లింగేశ్వరస్వామి, వేణుగోపాల స్వామి, తిరుపతమ్మ ఆలయం ఉంది. పెనుగంచిప్రోలులో కొన్ని దేవాలయాలు పూర్తిగా కనుమరుగుకాగా.. ఈ ఆలయాల్లోని విగ్రహాలు తవ్వకాల్లో బయటపడ్డాయి.ఓ ఇంటి నిర్మాణానికి పునాదుల తవ్వుతున్న సమయంలో పెద్ద నంది విగ్రహం బయటపడగా.. విగ్రహాన్ని తీసుకెళ్లి శ్రీ తిరుపతమ్మ ఆలయంలో ఏర్పాటు చేశారు.

సీఎం రేవంత్ ఫోకస్ పెట్టినా మారని తీరు.. సిద్ధిపేట 'హస్తం'లో తగ్గని ఆధిపత్య పోరు

సిద్ధిపేట : సిద్ధిపేట రాజకీయాల్లో మరోసారి కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలు చర్చనీయాంశంగా మారాయి. బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్–బీజేపీ శ్రేణుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసిన విషయం తెలిసిందే. బీజేపీ చేపట్టిన సేవా జ్యోతి కలశ యాత్ర, అదే సమయంలో కాంగ్రెస్ శ్రేణులు మోదీ ఫ్లెక్సీ దహనానికి ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో మహిళా కార్యకర్తలు పరస్పరం జుట్టు పట్టుకుని బాహాబాహీకి దిగడం, పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టడం, అనంతరం వ్యవహారం పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లడం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఒకవైపు బీజేపీ నేతలు కాంగ్రెస్ శ్రేణులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా.. మరోవైపు తమ మహిళా నాయకురాళ్లపై బీజేపీ కార్యకర్తలు దాడి చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతలు పోలీసులను ఆశ్రయించారు. ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్న నేపథ్యంలో ఈ ఘటన ఇప్పుడు రాజకీయ రగడగా మారింది.బయట బీజేపీతో ఫైట్.. లోపల కాంగ్రెస్‌లో ఫైట్ : అయితే, ఈ ఘర్షణకు మించిన చర్చ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలపైనే నెలకొంది. బీజేపీతో రాజకీయ పోరాటం ఒకవైపు సాగుతుండగా.. తమ పార్టీకి చెందిన మహిళా నేతలు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో స్థానికంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పలువురు కాంగ్రెస్ నేతలు ఎంతవరకు స్పందించారు? ఎవరు ముందుకొచ్చారు? ఎవరు దూరంగా ఉన్నారు? అన్నది పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. మహిళా నేతలపై దాడి జరిగిందని సమాచారం అందుకున్న డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డి గజ్వేల్ నుంచి సిద్ధిపేటకు చేరుకుని బాధిత మహిళా నేతలను పరామర్శించడం, వారికి ధైర్యం చెప్పడం, అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడం కాంగ్రెస్‌లో ఒక వర్గం నుంచి ప్రశంసలు అందుకుంటుండగా.. పార్టీకి చెందిన ఇతర ముఖ్య నాయకులు మాత్రం ఘటనకు దూరంగా ఉన్నారనే విమర్శలు మరోవైపు వినిపిస్తున్నాయి. అయితే, ఈ గైర్హాజరీకి వాస్తవ కారణాలు ఏమిటన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. కానీ, ఘటన జరిగిన తీరు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు మాత్రం సిద్ధిపేట కాంగ్రెస్‌లో నాయకుల మధ్య సమన్వయంపై మరోసారి చర్చకు తెరలేపాయి.'అందరూ ఒక్కటే' అన్న మాటకు ఆచరణలో పరీక్ష : సిద్ధిపేటలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలంటే క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాల్లోనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గంలో వివిధ నాయకులు తమ తమ రాజకీయ ప్రభావాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారనే చర్చ చాలాకాలంగా సాగుతోంది. నాయకుల మధ్య సమన్వయం కొరవడితే దాని ప్రభావం నేరుగా కార్యకర్తలపై పడుతుందని, ఒక్కో వర్గం ఒక్కో కార్యక్రమాన్ని నిర్వహిస్తే పార్టీకి సమష్టి నాయకత్వం ఉన్నదనే భావన ప్రజల్లో బలపడదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే, సిద్ధిపేటలో కాంగ్రెస్ బలోపేతంపై రాష్ట్ర నాయకత్వం దృష్టి పెట్టినట్లు పలు రాజకీయ కథనాలు వెలువడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్ధిపేటపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు, అక్టోబర్‌లో సిద్ధిపేటలో పర్యటన లేదా భారీ సభపై పార్టీ వర్గాల్లో చర్చ జరిగినట్లు వార్తలు వచ్చాయి. హరీశ్‌రావు జోరుకు చెక్ పెట్టాలంటే : సిద్ధిపేటలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు రాజకీయ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందన్న చర్చ ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ఫోకస్ పెట్టారనీ రాష్ట్ర రాజకీయాల్లో కొనసాగుతోంది. సిరిసిల్ల, సిద్ధిపేట వంటి బీఆర్ఎస్ నేతల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే, బహిరంగ సభలు నిర్వహించడం, రాష్ట్రస్థాయి నేతలను రంగంలోకి దించడం ఒక ఎత్తయితే.. స్థానికంగా కాంగ్రెస్ నాయకుల మధ్య సమన్వయం సాధించడం మరో ఎత్తు అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీపై పోరాటం చేయడానికి ముందు సొంత పార్టీలోని విభేదాలను సర్దుకోవాల్సిన అవసరం ఉంది, అలా చేయకుండా ఎన్ని చేసినా సిద్ధిపేటలో కాంగ్రెస్ బలోపేతం కావడం, హరీశ్‌రావు దూకుడుకు బ్రేకులు వేయడం కష్టమని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.ఒక్కో నేత.. ఒక్కో గ్రూపు? : సిద్ధిపేట కాంగ్రెస్‌లో నాయకత్వం విషయంలో చాలాకాలంగా విభిన్న అభిప్రాయాలు, ఆధిపత్య పోరు ఉన్నాయనే చర్చ ఉంది. ఎవరి అనుచరులు వారితోనే కార్యక్రమాలు నిర్వహించడం, ఒక నాయకుడి కార్యక్రమానికి మరో



వర్గం దూరంగా ఉండటం, పార్టీ కార్యక్రమాల కంటే వ్యక్తిగత రాజకీయ ప్రాధాన్యతకు ప్రాధాన్యం పెరుగుతోందన్న విమర్శలు కూడా తరచూ వినిపిస్తున్నాయి. తాజాగా.. బుధవారం జరిగిన ఘర్షణ తర్వాత మాత్రం ఈ చర్చలకు కొత్త ఊపు వచ్చింది. మరింత బలం చేకూరేలా చేసిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. బీజేపీతో మహిళా నేతలు బాహాబాహీకి దిగిన సమయంలో పార్టీ మొత్తం ఒకే స్వరంతో స్పందించిందా? బాధితులకు అండగా డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డితో పాటు మరో ఇద్దరు ముగ్గురు నేతలు మినహా మిగతా నేతలు ఎందుకు కనిపించలేదు? పార్టీ కార్యక్రమాల్లో కనిపించే నాయకులు సంక్షోభ సమయంలో కూడా అదే స్థాయిలో కలసి నిలుస్తున్నారా? అన్న ప్రశ్నలు ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణుల్లోనే వినిపిస్తున్నాయి.సీఎం ఫోకస్ పెట్టినా : సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రస్థాయి నాయకత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్న సమయంలోనే స్థానికంగా ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం పార్టీకి రాజకీయంగా ఇబ్బందికరంగా మారే అవకాశముందనే చర్చ జరుగుతోంది. రాష్ట్ర నాయకత్వం ఒక వ్యూహంతో ముందుకు వెళ్తుంటే.. స్థానిక నాయకత్వం మరో దిశలో కదిలితే లక్ష్యం సాధించడం కష్టమవుతుందని పార్టీ వర్గాల్లో కొందరు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా వచ్చే స్థానిక రాజకీయ సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ కేడర్‌ను ఏకతాటిపైకి తీసుకురావడం, నాయకుల మధ్య సమన్వయం పెంచడం, ప్రతి వర్గానికి సముచిత ప్రాధాన్యం ఇవ్వడం కీలకంగా మారిందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. వరుస విజయాలతో సిద్ధిపేట రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు దూకుడుకు కళ్లెం వేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సిద్ధిపేటపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అయితే, సిద్ధిపేటపై సాక్షాత్తు సీఎం రేవంత్‌రెడ్డే ఫోకస్ పెట్టారన్న సంగతి పార్టీ నేతలకు తెలిసినప్పటికీ కూడా...ఇవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరు పార్టీలోని కిందిస్థాయి శ్రేణులెవరికీ అంతుపట్టడం లేదు, అర్థం కావడం లేదు.'గ్రూపుల'కు బ్రేకులు వేస్తారా? : సిద్ధిపేటలో కాంగ్రెస్ బలపడాలంటే కేవలం ప్రత్యర్థి పార్టీని టార్గెట్ చేయడం సరిపోదని.. ముందుగా పార్టీ అంతర్గత సమన్వయాన్ని బలోపేతం చేయాల్సి ఉంటుందని స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధిపేటపై దృష్టి సారిస్తున్నారనే చర్చ నేపథ్యంలో ఇప్పుడు అందరి చూపు కాంగ్రెస్ స్థానిక నాయకత్వంపైనే పడింది. నేతల మధ్య ఉన్న విభేదాలను అధిగమించి అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడానికి రాష్ట్ర నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? స్థానిక నేతల మధ్య ఆధిపత్య పోరుకు అడ్డుకట్ట వేసి పార్టీని ఏకతాటిపైకి తెస్తారా? హరీశ్‌రావు రాజకీయ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ఏ వ్యూహాన్ని అమలు చేయబోతోంది? బయటి ప్రత్యర్థితో పోరాడే ముందు ఇంటి గడపలోనే ఉన్న విభేదాలను చక్కదిద్దుతుందా? ప్రస్తుతం సిద్ధిపేట కాంగ్రెస్‌లో ఇవే ప్రశ్నలు హాట్‌టాపిక్‌గా మారాయి.రాష్ట్ర నాయకత్వం సిద్ధిపేటపై ఫోకస్ పెట్టిందనే ప్రచారం ఒకవైపు.. స్థానికంగా మాత్రం నాయకుల మధ్య సమన్వయంపై చర్చ మరోవైపు.. ఈ రెండింటి మధ్య కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు సాగుతుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. హరీశ్‌రావు రాజకీయ దూకుడుకు చెక్ పెట్టాలన్న కాంగ్రెస్ వ్యూహం.. ముందుగా కాంగ్రెస్‌లోని అంతర్గత విభేదాలకు చెక్ పెట్టగలదా? సిద్ధిపేటలో 'హస్తం'ను బలోపేతం చేసే ముందు.. హస్తంలోని వేళ్లన్నీ ఒక్కటవుతాయా? చూడాలి మరి.

టీమ్‌లో మిత్రభేధం! ట్రంప్ గరం గరం



వాషింగ్టన్,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాజకీయ శిబిరంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నవంబర్ 3న జరగనున్న మధ్యంతర ఎన్నికలకు నెల రోజులు కూడా లేని సమయంలో.. తనకు అత్యంత సన్నిహితంగా పనిచేస్తున్న ఇద్దరు రాజకీయ సలహాదారుల విషయంలో ట్రంప్ కీలక హెచ్చరిక చేశారు. వారి ఇతర వ్యాపకాల్లో తన రాజకీయ కార్యకలాపాలతో ప్రయోజనాల ఘర్షణ (కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్ట్) ఉన్నట్లు తేలితే వెంటనే వారిని తొలగిస్తానని స్పష్టం చేశారు. ఈ వ్యవహారం వెనుక అసలు కథ.. ట్రంప్ సన్నిహిత రాజకీయ వ్యూహకర్తలు జేమ్స్ బ్లెయిర్, క్రిస్ లాసివిటా బాల్కన్ ప్రాంతానికి వెళ్లి.. రష్యా అనుకూల ప్రభుత్వంగా వర్ణించబడుతున్న బోస్నియా–హెర్జెగోవినాలోని రిపబ్లికా స్ర్ప్సా ప్రభుత్వానికి చెల్లింపు ప్రాతిపదికన సలహాలు ఇవ్వడమే.

అసలు విషయం తెలియకుండానే..

బ్లెయిర్, లాసివిటా విదేశీ పర్యటనకు వెళ్లిన విషయం కానీ.. వారు పనిచేసిన ప్రభుత్వం ఎవరిదన్న విషయం కానీ ట్రంప్‌కు ముందుగా తెలియలేదని అమెరికా మీడియా కథనాలు పేర్కొన్నాయి. న్యూయార్క్ టైమ్స్ కథనం వెలువడబోతున్న విషయం గురించి సమాచారం అందిన తర్వాతే ట్రంప్‌కు ఈ వ్యవహారం తెలిసినట్లు సమాచారం. అనంతరం మంగళవారం రాత్రి ట్రంప్ పలువురు సన్నిహితులతో ఫోన్‌లో మాట్లాడి.. ఈ కథనంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నట్లు కథనాలు వెల్లడించాయి.

'కాన్ఫ్లిక్ట్ ఉంటే.. వెంటనే తొలగిస్తా!'

ఈ పరిణామాల నేపథ్యంలో బుధవారం ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. బ్లెయిర్, లాసివిటా తనకు 'బయటి రాజకీయ సలహాదారులు' మాత్రమేనని స్పష్టం చేశారు. వారికి ఇతర క్లయింట్లు ఉండటం సాధారణమేనని పేర్కొన్నారు. అయితే వారి ఇతర పనులు తన రాజకీయ కార్యకలాపాలతో ప్రయోజనాల ఘర్షణకు దారితీస్తే మాత్రం చర్య తప్పదని హెచ్చరించారు."కాన్ఫ్లిక్ట్ ఉంటే.. వెంటనే వారిని తొలగిస్తా" అంటూ ట్రంప్ స్పష్టం చేశారు.ఆ తర్వాత ఓవల్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు ట్రంప్ స్వరం కొంత భిన్నంగా కనిపించింది. ఇద్దరూ స్వతంత్ర వ్యక్తులని, అనేక మంది క్లయింట్ల కోసం పనిచేయడం కన్సల్టెంట్లకు సాధారణమేనని చెప్పారు. వారి ఇతర ఒప్పందాల గురించి తనకు పూర్తిగా తెలియదని.. ఏదైనా ప్రయోజనాల ఘర్షణ ఉందని తేలితే మాత్రం తొలగిస్తానని పునరుద్ఘాటించారు.

బాల్కన్‌కు ఎందుకు వెళ్లారు?

న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం.. బ్లెయిర్, లాసివిటా ఇటీవల బోస్నియా–హెర్జెగోవినాలోని రిపబ్లికా స్ర్ప్సాకు వెళ్లారు. అక్కడి ఎన్నికలకు ముందు ఓటింగ్ సంబంధిత అంశాలపై సలహాలు అందించారు.ఈ పని కోసం వాషింగ్టన్‌కు చెందిన ఓ న్యాయ సంస్థ ద్వారా వారికి వందల వేల డాలర్ల చొప్పున చెల్లింపులు జరిగినట్లు కథనం పేర్కొంది. ఆ న్యాయ సంస్థను రిపబ్లికా స్ర్ప్సా ప్రభుత్వం నియమించుకున్నట్లు సమాచారం.అయితే ఈ సలహాలు అక్కడి ప్రభుత్వానికే ఇచ్చామని, ప్రభుత్వాన్ని నియంత్రించే జాతీయవాద పార్టీకి కాదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రభుత్వ వ్యవస్థ, ఆ పార్టీ మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్న నేపథ్యంలో ఈ అంశం మరింత చర్చకు దారితీసింది.

ఎన్నికల వేళ విదేశీ వ్యవహారం..

ఇక్కడే అసలు రాజకీయ చిక్కు మొదలైంది.అమెరికాలో నవంబర్ 3న మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. రిపబ్లికన్ అభ్యర్థులను గెలిపించేందుకు ట్రంప్ రాజకీయ యంత్రాంగం భారీగా ప్రచారం సాగిస్తోంది. అలాంటి కీలక సమయంలో ఆయనకు అత్యంత సన్నిహితంగా పనిచేసే ఇద్దరు వ్యూహకర్తలు విదేశాల్లో ఎన్నికల సంబంధిత సలహాలు ఇవ్వడం చర్చనీయాంశమైంది.బ్లెయిర్ ప్రస్తుతం ట్రంప్ అనుకూల సూపర్ ప్యాక్ నడిపిస్తున్నారు. మధ్యంతర ఎన్నికల వ్యూహంలో ఆయనకు కీలక బాధ్యతలు ఉన్నాయి. లాసివిటా కూడా లో సీనియర్ సలహాదారుగా వ్యవహరిస్తున్నారు.

కోట్లాది డాలర్ల ఎన్నికల ప్రచారం

అమెరికా మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో రిపబ్లికన్ అభ్యర్థుల కోసం భారీగా నిధులు ఖర్చు చేస్తోంది. ముఖ్యంగా సంప్రదాయంగా రిపబ్లికన్లకు అనుకూలంగా ఉండే కొన్ని ప్రాంతాల్లో కూడా పోటీ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో.. ప్రచార వ్యూహాలు, నిధుల సమీకరణ, ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాల్లో బ్లెయిర్, లాసివిటా కీలక పాత్ర పోషిస్తున్నారు.ఇలాంటి సమయంలో వారిద్దరూ విదేశీ ప్రభుత్వానికి చెల్లింపు ప్రాతిపదికన పనిచేయడం ప్రశ్నలను లేవనెత్తింది.

ట్రంప్‌కు సన్నిహితులే.

.క్రిస్ లాసివిటా ట్రంప్ 2024 అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కీలక మేనేజర్‌గా

భారత్‌లో ఉగ్రవాదులు స్టార్‌లింక్ వాడుతున్నారన్నది అబద్ధం

ముంబై, భారత్‌లో ఉగ్రవాద లేదా తిరుగుబాటు సంస్థలు తమ స్టార్‌లింక్ సేవలను వినియోగిస్తున్నాయన్న వార్తలను స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. "భారత్‌లో స్టార్‌లింక్ సిగ్నల్స్ ప్రస్తుతం నిలిపివేయబడ్డాయి (స్విచ్ ఆఫ్). కాబట్టి, ఎవరైనా ఏ కారణం చేతనైనా వాటిని వినియోగించారనే వార్తల్లో వాస్తవం లేదు" అని ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పేర్కొన్నారు.ఇటీవల మణిపూర్–మయన్మార్ సరిహద్దు ప్రాంతాల్లోని తిరుగుబాటు గ్రూపుల నుండి భారత భద్రతా దళాలు స్టార్‌లింక్ టెర్మినళ్లను స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే మస్క్ స్పందించారు. అయితే, ఒక నిర్దిష్ట ప్రాంతంలో శాటిలైట్ సిగ్నల్స్ అందుబాటులో లేనప్పుడు, కేవలం టెర్మినల్స్ ఉన్నంత మాత్రాన ఇంటర్నెట్ సేవలను పొందడం సాంకేతికంగా సాధ్యం కాదని నిపుణులు విశ్లేషిస్తున్నారు.మరోవైపు, అక్టోబర్ 7న జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ 2026)లో స్పేస్‌ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్ మాట్లాడారు. భారత భద్రతా నిబంధనలకు అనుగుణంగా దేశంలో ఇప్పటికే 20 గేట్‌వే సైట్లను ఏర్పాటు చేశామని, వినియోగదారుల డేటా దేశ సరిహద్దులు దాటకుండా కఠిన చర్యలు తీసుకున్నామని ఆమె వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అవసరమైన టెలికాం అనుమతులు, స్పెక్ట్రమ్ కేటాయింపులు పూర్తయితే వాణిజ

పబ్లిక్‌లో లీడర్లు జాగ్రత్తగా ఉండాల్సిందే



హైదరాబాద్,ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ ఓ విద్యార్థినితో వ్యవహరించిన తీరు సోషల్ మీడియాలో దుమారానికి కారణం అయింది. మహాలక్ష్మి పథకం గురించి ప్రచారం చేసుకునేందుకు ప్రజాప్రతినిధిగా బస్సు ఎక్కిన ఆయన ప్రయత్నించారు. కానీ ఆ వీడియో క్లిప్‌లోని బాడీ లాంగ్వేజ్ మాత్రం నెటిజన్లను, విపక్షాలను తీవ్రస్థాయిలో ఆగ్రహానికి గురిచేసింది. ఆ తర్వాత ఆయన స్వయంగా స్పందిస్తూ.. తాను ఆ అమ్మాయిని కూతురిలా భావించానని, తండ్రి స్థానంలో ఉండి వాత్సల్యంతో ప్రేమను మాత్రమే చూపించానని, ఎలాంటి తప్పుడు ఆలోచనలూ లేవని వివరణ ఇచ్చుకున్నారు. మల్‌రెడ్డి చెప్పిన మాటలు అక్షరాలా నిజమే కావచ్చు. ఆయన మనసులో చెడు ఆలోచన లేకపోచ్చు.. కానీ, వ్యక్తిగత సదుద్దేశాలకు, సమాజం చూసే దృష్టికోణానికి మధ్య ఉండే అంతరాన్ని విస్మరించడమే ఇక్కడ అసలు సమస్య.

రాజకీయ నేతలను ఎప్పుడూ పాజిటివ్‌గా చూడరు !

సమాజం, మరీ ముఖ్యంగా నిత్యం కాపుకాసే సోషల్ మీడియా సమాజం.. రాజకీయ నాయకులను ఎప్పుడూ సాధారణ దృష్టితో చూడదు. ఒక సామాన్యుడు తండ్రిలా ప్రేమ చూపించినా అర్థం చేసుకునే సమాజం, అదే పని ఒక రాజకీయ నాయకుడు పబ్లిక్ స్పేస్‌లో చేస్తే అంత సులభంగా పాజిటివ్‌గా తీసుకోదు. రాజకీయ నేతల ప్రతి అడుగును, ప్రతి కదలికను అనుమానంతో, విమర్శనాత్మక కోణంలోనే చూస్తుంది. ఈ కఠిన వాస్తవాన్ని ప్రజాజీవితంలో ఉన్న నాయకులు విధిగా గుర్తించాలి. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకులు కెమెరాలు, స్మార్ట్‌ఫోన్లు చేతుల్లో ఉన్న నేటి డిజిటల్ యుగంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. నా ఉద్దేశం మంచిది కదా, ఏమవుతుందిలే అనే అమాయకత్వమో లేక నిర్లక్ష్యమో ప్రదర్శిస్తే.. నేడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఎదుర్కొంటున్న తరహా చేదు పరిస్థితులను, పరువు నష్టాన్ని భరించక తప్పదు.

మంచోడ్ననే సెల్ఫ్ సర్టిఫికెట్లు చెల్లవు!

రాజకీయ నాయకులకు పబ్లిక్ డొమైన్‌లో ఎలా వ్యవహరించాలన్నదానిపై చాలా అవగాహనతో ఉండాలి. ఒకరు మైనర్ బాలిక అయినా, యువతి అయినా లేక ఏ పౌరుడైనా.. వారి వ్యక్తిగత పరిధిలోకి వెళ్లి తాకే హక్కు ఎవరికీ ఉండదు. ఎంత వాత్సల్యం ఉన్నా, దాన్ని మాటల్లోనో లేదా ప్రభుత్వ పథకాల అమలు ద్వారానో చూపించవచ్చనే కనీస విచక్షణ ప్రజాప్రతినిధులకు ఉండాలి. నేను తండ్రిలా మాట్లాడాను, నా మనస్సు నిష్కల్మషమైనది అంటూ బహిరంగ వేదికలపై ఇచ్చే స్వీయ ధ్రువీకరణలు పబ్లిక్ పర్సెప్షన్‌ను మార్చలేవు. నాయకుడి అంతరంగంలో ఏముందో ప్రపంచానికి కనిపించదు. కెమెరా లెన్స్‌లో ఏం రికార్డయింది, ప్రజలు దాన్ని ఎలా అర్థం చేసుకున్నారు అనేదే అంతిమంగా నిలుస్తుంది.

మల్ రెడ్డి మాత్రమే కాదు అందరికీ వర్తిస్తుంది!

ఈ వివాదం ఒక్క మల్‌రెడ్డి రంగారెడ్డికి మాత్రమే పరిమితమైనది కాదు. రాజకీయ నాయకులందరికీ ఇది ఒక బలమైన హెచ్చరిక. నిత్యం విపక్షాలు, ట్రోల్ గ్రూపులు నాయకుల చిన్న పొరపాటు కోసమైనా కాచుకుని కూర్చుంటున్నాయి. ఒక చిన్న 10 సెకన్ల వీడియో క్లిప్ ఒక నాయకుడి దశాబ్దాల రాజకీయ ప్రతిష్టను మసకబార్చేయగలదు. మంచి సంకల్పం ఉన్నంత మాత్రాన హద్దులు దాటి ప్రవర్తించడం చెల్లదని, బాధ్యతాయుతమైన ప్రవర్తన మాత్రమే నాయకుడిని కాపాడుతుందని ఈ ఉదంతం స్పష్టం చేస్తోంది. స్వచ్ఛమైన మనసును చాటుకోవాల్సింది పబ్లిక్ టచ్‌లతో కాదు.. పకడ్బందీ బాధ్యతతో కూడిన హుందాతనంతోనే!

పల్లె పల్లెకు పొన్నమన్న.. హుస్నాబాద్ అభివృద్ధికి కొత్త దిశ!

హుస్నాబాద్: ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు నాయకులు గ్రామాల్లో పర్యటించడం సాధారణమే. అయితే నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని లక్ష్యంగా చేసుకుని.. అక్కడి పరిస్థితిని స్వయంగా తెలుసుకుంటూ.. సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించేలా మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన 'పల్లె పల్లెకు పొన్నమన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమం కొనసాగుతోంది. ఆగస్టులో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భాగంగా 173 గ్రామాల్లో పర్యటించాలనే లక్ష్యంతో మంత్రి ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే 50కి పైగా గ్రామాల్లో పర్యటన పూర్తయింది.

ప్రజల మధ్యే.. పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లపై ఆరా..

గ్రామాల్లో మంత్రి పర్యటనకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి వివరిస్తుండగా.. సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ తదితర పెన్షన్ల సమస్యలు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అంశాలపై ప్రజలు వినతులు అందిస్తున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశిస్తున్నారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, పాఠశాలలు, అంగన్‌వాడీలు, సాగునీరు వంటి సమస్యలను కూడా ప్రజలు మంత్రి దృష్టికి తీసుకు వస్తున్నారు. అధికారులు ఇచ్చే నివేదికలతోపాటు.. క్షేత్రస్థాయిలో ప్రజలు చెబుతున్న సమస్యలను పరిశీలిస్తూ పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు.

గ్రామానికో సమస్య.. పరిష్కారానికి కార్యాచరణ

173 గ్రామాల్లో అవసరాలు ఒక్కోచోట ఒక్కో విధంగా ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో రహదారులు ప్రధాన సమస్యగా ఉంటే.. మరికొన్ని చోట్ల తాగునీరు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయి. రైతులు సాగునీరు, కాలువల పనులను ప్రస్తావిస్తున్నారు. పాఠశాలలకు ప్రహరీలు, అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు, గ్రామాలకు అంతర్గత రహదారులు కావాలన్న వినతులు వస్తున్నాయి. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు.. అవసరమైన నిధులు, ప్రతిపాదనలు, పనుల పురోగతిపై మంత్రి ఆరా తీస్తున్నారు.

గౌరవెల్లిపై రైతుల ఆశలు.. మౌలిక వసతులపై దృష్టి

నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన గౌరవెల్లి ప్రాజెక్టు పై రైతుల్లో ఆశలు ఉన్నాయి. ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి 2027 నాటికి పూర్తి చేసి నీటిని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రాజెక్టు పూర్తయితే నియోజకవర్గ పరిధిలోని వేల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కలగనుంది. గ్రామాల్లో రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, బస్ షెల్టర్లు, పాఠశాలల ప్రహరీలు, అంగన్‌వాడీ భవనాలు తదితర మౌలిక వసతులపై కూడా దృష్టి సారిస్తున్నారు.

నీటిని ఒడిసిపట్టేలా.. సోలార్ మోడల్.. ఆయిల్‌పామ్‌కు ప్రోత్సాహం



వర్షపు నీటిని వృథా కాకుండా భూగర్భ జలాలను పెంచేందుకు 'ప్రతి ఇంటికి ఇంకుడు గుంత.. ప్రతి పొలానికి పంటకుంట.. ప్రతి గ్రామానికి ఊరుకుంట' అనే విధానంతో నీటి సంరక్షణ చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. హుస్నాబాద్‌ను సోలార్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు సాగుతున్నాయి. కేశవాపూర్‌ను మోడల్ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేయడంతోపాటు సోలార్ వీధిదీపాలు, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నారు.రైతులకు అదనపు ఆదాయ మార్గంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తూ.. ప్రభుత్వం అందించే మొక్కలు, డ్రిప్ సదుపాయాలను వినియోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు స్టీల్ బ్యాంకుల ఏర్పాటుకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను వినడమే కాకుండా.. వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం ద్వారా అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది. 'పల్లె పల్లెకు పొన్నమన్న' కార్యక్రమం ద్వారా 173 గ్రామాల అవసరాలను గుర్తించి.. వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించడమే లక్ష్యంగా మంత్రి ముందుకు సాగుతున్నారు.


"ప్రజల సమస్యలే ప్రథమ ప్రాధాన్యం":మంత్రి పొన్నం ప్రభాకర్

"హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటున్నాం. ప్రతి గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నాం. గౌరవెల్లి ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసి నియోజకవర్గంలోని వేల ఎకరాలకు సాగునీరు అందించడమే మా లక్ష్యం. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తాం. హుస్నాబాద్‌ను సోలార్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంతోపాటు ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తాం. వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంచే చర్యలు చేపడతాం. ప్రజల భాగస్వామ్యంతో హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తాం." అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

మతం పెడుతున్నావా? పార్టీ పెడుతున్నావా విజయసాయి?

అమరావతి,జగన్ అధికారంలో ఉన్నన్ని రోజులు రాజ వైభోగాలు అనుభవించాడు. జగన్ తర్వాత జగన్ అనే స్థాయిలో ఉండి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ పెత్తనం చెలాయించి, జగన్ ఘోరంగా ఓడిన తర్వాత నేను రాజకీయాలకు దూరంగా ఉంటా, వ్యవసాయం చేసుకుంటా అంటూ కబుర్లు చెప్పి, తీరా ఆరు నెలలు విశ్రాంతి తీసుకుని రాజకీయాలు చేస్తా, పార్టీ పెడతా అంటూ ప్రెస్‌మీట్లు పెడుతున్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మాటలు చూస్తుంటే వైఎస్ జగన్‌ను అభిమానించే వారే కాదు.. టీడీపీ వారు సైతం అరే, ఈ మాటలు విజయసాయిరెడ్డే మాట్లాడుతున్నాడా.. జగన్ క్రిస్టియన్ అని మేము కూడా ఇన్ని సార్లు అనలేదే అని చర్చించుకుంటున్నారు.ఇవాళ తిరుపతిలో విజయసాయిరెడ్డి ప్రెస్‌మీట్ చూసిన తర్వాత ఆయన రాజకీయ పార్టీ పెడుతున్నారా? లేక ఏమైనా మతం పెడుతున్నారా? అనే అనుమానాలు వస్తున్నాయి. మాటకు ముందు జగన్ క్రిస్టియన్, నీ పేరు చివర రెడ్డి పెట్టుకోవడానికి వీలు లేదు, రెడ్డి పెట్టుకోవాలంటే మతం మారి జగన్ మోహన్ రెడ్డి అని పెట్టుకో అంటూ ఏదో స్వామీజీలాగా, రెడ్లందరినీ ఉద్ధరించే నాయకుడిలాగా మాట్లాడటం చూసి జనాలు ఆశ్చర్యపోతున్నారు.

జగన్ దగ్గర, అంతకు ముందు ఆయన కుటుంబం దగ్గర జీతం తీసుకునే ఉద్యోగిగా పనిచేసినప్పుడు, ఆయన పార్టీలో పదవులు అనుభవించినప్పుడు ఆయన మతం, ఆయన కులం విజయసాయిరెడ్డికి కనిపించలేదా అంటూ వైసీపీ కంటే టీడీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. అయినా పేరు చివరన రావు, రాయుడు, రెడ్డి, నాయుడు, చౌదరి అని పెట్టుకోవడానికి కూడా ఇలాంటి నిబంధనలే ఉంటాయా అనేది విజయసాయిరెడ్డి చెప్పేవారికి ఎవరికీ తెలియదు.వ్యవసాయం చేసుకుంటా అని చెప్పి.. రాజకీయాలు చేస్తా అంటూ ముందుకు వచ్చిన వ్యక్తి ఏదో ప్రజలకు ఉపయోగపడే మాటలు, పనులు చేస్తారని జనాలు అనుకుంటే.. ఇతర రాజకీయ పార్టీల కంటే భిన్నంగా రెడ్డి, కమ్మ, హిందూ, క్రిస్టియన్ అంటూ విజయసాయి పదే పదే ప్రస్తావన తేవడం చూస్తుంటే విజయసాయిరెడ్డి అజెండా ఏంటో అర్థం అవుతోంది.రాజకీయ నాయకుడు అన్న తర్వాత ప్రతి కులం, ప్రతి మతం, ప్రతి మనిషిని సమానంగానే చూడాలి. కులంతోనో, మతం పేరుతోనో



రాజకీయాలు చేద్దాం అంటే తెలుగు ప్రజలు ఎంత వరకు నమ్ముతారో ఎన్నికల తర్వాత కానీ తెలియదు.ఇప్పటికి 4 ప్రెస్‌మీట్లు పెట్టిన విజయసాయి, తర్వాత ఏర్పాటు చేస్తానంటున్న రాజకీయ పార్టీకి నాయకుడిగా ఉంటారా? లేక మఠాధిపతిగా ఉంటారా? అనే అనుమానం జనాల్లో కనిపిస్తోంది.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

సికింద్రాబాద్,దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఎన్ హెచ్ ఎం కింద పనిచేస్తున్న ఉద్యోగులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు క్రమబద్ధీకరించి, పర్మినెంట్ ఉద్యోగులుగా కొనసాగిస్తున్నాయి. అయితే తెలంగాణలో మాత్రం ఇంతకాలంగా సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇప్పటివరకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరమని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు.హెల్త్ డిపార్ట్మెంట్లో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న దాదాపు 17 వేల మంది ఉద్యోగులు గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. వీరిలో డాక్టర్లు, నర్సులు, టెక్నికల్ సిబ్బంది తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులు ఉన్నారని అన్నారు.ఎన్ హెచ్ ఎం పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ఉద్యోగుల విధివిధానాలు, ఉద్యోగ భద్రత, ఇతర

జీఎస్టీలో కీలక మార్పులు.. వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులకు భారీ ఊరట



న్యూఢిల్లీ, జీఎస్టీ కౌన్సిల్ 57వ సమావేశంలో వ్యాపార వర్గాలకు, పన్ను చెల్లింపుదారులకు ఊరటనిచ్చే పలు కీలక నిర్ణయాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. సేవల ఎగుమతులకు సంబంధించిన నిబంధనలలో మార్పులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. విదేశీ క్లయింట్లకు తమ విదేశీ శాఖల ద్వారా సేవలు అందించే భారతీయ కంపెనీలకు ఇకపై ఎగుమతి ప్రయోజనాలు లభించనున్నాయి. అలాగే విదేశీ క్లయింట్లకు చెందిన వస్తువులకు సంబంధించి టెస్టింగ్, రిపేర్, సర్టిఫికేషన్, పరిశోధన లేదా ప్రాసెసింగ్ పనులను భారతదేశంలో నిర్వహిస్తే, ఆ వస్తువులు దేశం దాటి వెళ్లకపోయినా వాటిని సేవల ఎగుమతులుగానే పరిగణిస్తారు. చిన్న ఈ-కామర్స్ విక్రేతల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, విక్రేత ఒక రాష్ట్రంలో భౌతిక ఉనికిని కలిగి ఉంటే చాలు, వేరే రాష్ట్రంలోని ఈ-కామర్స్ ఆపరేటర్ వేర్‌హౌస్‌ను తమ ప్రధాన వ్యాపార స్థలంగా ప్రకటించుకోవడానికి అనుమతి లభిస్తుంది.ఈ 57వ సమావేశంలో పన్ను రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదని, ఇకపై రేట్ల సమీక్షను ఏడాదికి ఒకసారి ప్రత్యేకంగా జరిగే సమావేశంలో మాత్రమే చేపడతామని కౌన్సిల్ స్పష్టం చేసింది. అంతేకాకుండా రవాణా రంగానికి పెద్ద ఊరటనిస్తూ, వేర్వేరు రాష్ట్రాల గుండా వెళ్లే సరుకు రవాణా వాహనాలను కేవలం ప్రారంభ, తుది పాయింట్లలో మాత్రమే తనిఖీ చేస్తారని, స్పష్టమైన సమాచారం ఉన్నప్పుడు జాయింట్ కమిషనర్ లేదా ఆపై స్థాయి అధికారిక అనుమతితోనే వాహనాలను నిలిపివేసేందుకు వీలుంటుందని తెలిపారు. ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ కింద ఇన్పుట్ సేవలపై చెల్లించిన పన్నులకు కూడా ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ రిఫండ్ సౌకర్యాన్ని విస్తరించారు. ఈ ప్రయోజనం 2026 నవంబర్ 1 తర్వాత పొందే క్రెడిట్‌కు వర్తిస్తుండగా, ప్లాంట్ అండ్ మెషినరీపై రిఫండ్‌ను నెలవారీ పద్ధతిలో లెక్కించి 2027 ఏప్రిల్ 1 నుండి అమలు చేయనున్నారు.ఉద్యోగులకు యాజమాన్యాలు అందించే హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై, అలాగే ఫ్యాక్టరీ వెలుపల వేసే టెలికాం టవర్లు, పైప్‌లైన్లపై ఐటీసీ పొందేందుకు కౌన్సిల్ అనుమతించింది. దీనికి తోడు సాధారణ జీఎస్టీ జరిమానాను రూ. 25,000 నుండి రూ. 10,000కి తగ్గించారు. పన్నుల పరిపాలనను సులభతరం చేసే దిశగా అరెస్టు అధికారాలను తొలగించడమే కాకుండా, క్రిమినల్ ప్రాసిక్యూషన్ పరిమితిని రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్లకు పెంచారు. ఈ నిర్ణయాల పట్ల వ్యాపార, నిపుణ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అరెస్టు నిబంధనల సవరణ, ప్రాసిక్యూషన్ పరిమితి పెంపు వల్ల ఉద్దేశపూర్వక పన్ను ఎగవేతలకు, సాంకేతిక లోపాలు లేదా బకాయిల వివాదాలకు తేడా స్పష్టమవుతుందని, తద్వారా పన్ను విధానంలో మరింత పారదర్శకత పెరిగి వ్యాపార నిర్వహణ సులభతరం అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

డాక్టర్ సునీత రెడ్డి.. పులివెందుల ప్రహ్లాద.. ఈ కష్టం పగవాడికి కూడా రావద్దు..

అమరావతి, కన్న తండ్రి కళ్ళముందే రక్తపు మడుగులో.. అప్పటిదాకా మాట్లాడి.. కుశల ప్రశ్నలు అడిగిన ఆయన గొంతు మూగబోయింది. వాస్తవానికి ఆయన మరణం బలవంతంగా వచ్చింది. ఆ పెనుగులాటలో ఎంత ఇబ్బంది పడ్డారో.. ఆ నెత్తుటి కత్తులు ఆయన శరీరాన్ని చీల్చివేస్తుంటే ఎంత ఇబ్బంది పడ్డారో.. పగవాడికి కూడా ఈ నరకం రావద్దు.. ఇంతటి కష్టం వైరీవర్గాన్ని కూడా దక్కొద్దు.తండ్రి చనిపోతే.. ఆ బాధను ఆమె ఇప్పటికీ మోస్తూనే ఉంది. అవమానాలను భరిస్తూనే ఉంది. నా తండ్రి చనిపోయాడు.. పలానా వాడు చంపేశాడు. ఇదిగో ఆధారాలు.. వేయండి శిక్ష. నా తండ్రి ఆత్మకు శాంతి కలిగేలా చేయండి.. ఇలా ఆమె నినదించని రోజు లేదు. ఎక్కని మెట్లు లేవు. దిగని గడపలు లేవు. తన తండ్రి మరణం వెనుక ఉన్న అదృశ్య శక్తులను జైలుకు పంపించాలని ఆమె కోరుతుంటే.. ఆస్తికోసం.. అంతస్తుల కోసం.. డబ్బు కోసం ఆమె చంపిందని ఉల్టా ప్రచారం మొదలైంది. వాస్తవానికి ఇటువంటి బాధ ఏ కన్న కూతురికి రావద్దు. పైగా కళ్ళముందు తండ్రి రక్తపు మడుగులో పడి ఉంటే.. ఆ దృశ్యాన్ని చూసే దురదృష్టం ఏ కుమార్తెకు లభించవద్దు.ఇంతటి దారుణం జరిగిన తర్వాత.. ఇంతటి ఘోరాన్ని ఆమె చూసిన తర్వాత.. దేవుడా.. ఎందుకు వేసావ్ నా తండ్రికి ఇంతటి శిక్ష.. ఎందుకు పెడుతున్నావ్ నన్ను ఇంతటి బాధ.. ఏం పాపం చేసాం.. ఏమి ఇబ్బంది పెట్టాం.. నా తండ్రి చేసిన తప్పేంటి.. నా తండ్రిని చంపిన ఆ దుర్మార్గుల భరతం ఎప్పుడు పడతావ్.. ఇలా మౌనంగా ఆమె రోధిస్తూనే ఉంది. కంట కన్నీరు పెడుతూనే ఉంది. ఏడ్చి ఏడ్చి ఆమె కళ్ళల్లో కన్నీరు కూడా ఇంకిపోయింది.వైయస్ వివేకానంద రెడ్డి చనిపోయిన తర్వాత.. కొద్దిరోజుల పాటు జగన్.. సాక్షి మీడియా.. వైసిపి నాయకులు సునీతకు అండగా నిలిచారు. లేని ప్రేమను నటించారు. సాక్షిలో అయితే నారా సుర రక్త చరిత్ర అంటూ తాటికాయ పరిమాణంలో అక్షరాలు రాసి.. చంద్రబాబుని హంతకుడిగా చిత్రీకరించారు. ముందుగా వివేకానంద రెడ్డి మరణాన్ని గుండెపోటుగా భావించారు. ఆ తర్వాత సాక్షి స్ట్రోకింగ్ లో కూడా అదే విషయాన్ని ప్రస్తావించారు. కానీ ఆ తర్వాత నాలుక మడత పెట్టారు. వైయస్ వివేకానంద రెడ్డిని చంపింది చంద్రబాబు అంటూ విష ప్రచారం



మొదలుపెట్టారు.బట్ట కలిసి మీద వేయడంలో.. విష ప్రచారం చేయడంలో వైసిపికి ఎన్నో రికార్డులు ఉన్నాయి. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానికి రిలయన్స్ కారణమంటూ.. రిలయన్స్ ఆస్తుల మీద దాడులు చేసింది జగన్ వర్గీయులు. అదే రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సూచించిన వాళ్లకు రాజ్యసభ సీటు ఇచ్చింది కూడా జగన్. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. ఇలాంటి డబుల్ స్టాండర్డ్ రాజకీయాలు జగన్ కు వెన్నతో పెట్టిన విద్య.ఇప్పుడు సునీత రెడ్డి న్యాయం కోసం తిరుగుతోంది. సిబిఐ వివేకానంద రెడ్డి మరణం లో అసలు విషయాలను తవ్వుతోంది. ఈడి ఇందులో ఉన్న మనీలాండరింగ్ వ్యవహారాలను బయటపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ కేసులో ఎన్నో దారుణాలు ఉన్నాయి. మరెన్నో చీకటి నిజాలు ఉన్నాయి. కాకపోతే ఇన్ని సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా ఇప్పటికీ సునీత రెడ్డికి న్యాయం జరగడం లేదు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత .. సునీత రెడ్డికి నమ్మకం కలుగుతోంది. తన తండ్రిని చంపిన వారికి జైలు శిక్ష పడుతుందని ఆమె భావిస్తోంది. కానీ ఇంతటి క్రతువులో ఆమె చేస్తున్న పోరాటం భక్త ప్రహ్లాదను తలపిస్తోంది. కాకపోతే అందులో భక్త ప్రహ్లాద తండ్రి రాక్షసుడు. ఈ కథలో తండ్రి మాత్రం రాక్షసుల చేతిలో హత్యకు గురయ్యాడు. రాక్షసులు చనిపోతే పండగ చేసుకుంటారు. రాక్షసులు మనుషులను చంపితే వాళ్ల తరపు వాళ్ళు కన్నీళ్లు పెట్టుకుంటారు. అచ్చం సునీత రెడ్డి లాగా.

కెసిఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో అమరవీరుల కాలనీ.. రేవంత్ ప్లాన్ ఏంటి



హైదరాబాద్, కెసిఆర్ ఎర్రవల్లిలో అమరవీరుల కాలనీ నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశం తెలంగాణ రాజకీయాల్లో సంచలనం కలిగిస్తోంది. కేవలం దీనిని ఒక కాలనీ నిర్మాణ నిర్ణయంగా మాత్రమే కాకుండా.. భూమి.. కెసిఆర్ రాజకీయ వారసత్వం.. తెలంగాణ ఉద్యమ అమరవీరుల సెంటిమెంట్ అనే మూడు అంశాలను ఒకే చోట కలిపే నిర్ణయం లాగా చూడవచ్చు. అయితే దీని రాజకీయ ప్రభావం ఎలా ఉంటుందనేది ఇప్పుడు చెప్పడం కంటే.. ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో అనే అంశంగా చూడడమే ఉత్తమం...సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి లోని సర్వేనెంబర్ 325లో రికార్డుల ప్రకారం 388 ఎకరాలు ఉండగా.. క్షేత్రస్థాయిలో 343 ఎకరాలు మాత్రమే గుర్తించినట్టు అధికారులు చెబుతున్నారు అంటే 45 ఎకరాల మీద క్లారిటీ రావాల్సి ఉంది. ఈ భూముల పై రీ సర్వే చేయాలని.. సమీపంలోన భూ యజమానుల నుంచి రికార్డులు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కెసిఆర్.. ఆయన కుటుంబ సభ్యుల భూములు కూడా ఈ ప్రాంతానికి ఆనుకొని ఉన్నాయని అధికారులు చెబుతున్న నేపథ్యంలో.. వారికి కూడా నోటీసులు ఇస్తారని మీడియా సంస్థల కథనాల ద్వారా తెలుస్తోంది. ఇదే సమయంలో గుర్తించే ప్రభుత్వ భూమిలో అర్హులైన స్థానిక రైతులకు భూములు పంపిణీ చేయడంతో పాటు తెలంగాణ ఉద్యమ అమ వీరుల కోసం ప్రత్యేకంగా అమరవీరుల కాలనీ ఏర్పాటు చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. ఇళ్ల స్థలాలు మాత్రమే కాకుండా మౌలిక సదుపాయాలు కల్పించి 2027 జూన్ రెండు నాటికి నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నట్టు మీడియాలో వార్తలు వస్తున్నాయి.రాజకీయంగా కేసిఆర్ కు అత్యంత కీలకమైన ప్రాంతం ఎర్రవల్లి. తెలంగాణ రాజకీయాల్లో ఇది సాధారణ గ్రామం కాదు. కెసిఆర్ వ్యవసాయ క్షేత్రం వల్ల ఈ ప్రాంతానికి రాష్ట్రంలోనే రాజకీయంగా గుర్తింపు ఏర్పడింది ఇలాంటి ప్రాంతంలో తెలంగాణ అమరవీరుల కాలనీ వస్తే దానికి ఒక బలమైన రాజకీయ ప్రతీకాత్మకత ఏర్పడుతుంది. దీనిని రేవంత్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాలకు లభించే గౌరవం లాగా చూస్తోంది. గులాబీ పార్టీ మాత్రం ఈ పరిణామాన్ని భూముల వ్యవహారంతో ముడిపెట్టి ప్రశ్నించే అవకాశం ఉంది.. .తెలంగాణ ఉద్యమ చరిత్రతో గులాబీ పార్టీకి ఉన్న అనుబంధం దృష్ట్యా రాజకీయంగా రేవంత్ రెడ్డి తీసుకొని నిర్ణయం కీలకంగా కాబోతోంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అమరుల సెంటిమెంటును ఒక ప్రత్యక్ష ప్రభుత్వ నిర్మాణంతో అనుసంధానం చేస్తుంది. ఇది భవిష్యత్తులో తెలంగాణ ఉద్యమ వారసత్వం పై కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్య జరిగే రాజకీయ చర్చలకు మరో అంశాన్ని జోడించవచ్చు. రాజకీయంగా కాలనీ నిర్మాణం కంటే 45 ఎకరాల భూములు ఎక్కడ ఉన్నాయి అనే ప్రశ్న చాలా పెద్దది. 388 ఎకరాలు రికార్డులో ఉంటే.. 343 ఎకరాలు మాత్రమే క్షేత్రస్థాలు కనిపించడం ఎందుకు జరిగింది అనే ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం కోరుతుంది. 45 ఎకరాలు ప్రభుత్వ భూమి అని తేలితే ఒక రకమైన రాజకీయ చర్చ మొదలవుతుంది. ప్రవేట్ హక్కులు లేదా ఇతర చట్ట పరమైన అంశాలు బయటపడితే మర